Published from Eluru RNI NO:APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

కావలెను

లోకల్ RNI కలిగి ప్రతిరోజు ప్రింటింగ్ అవుతున్న ప్రజాభూమి దినపత్రికకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఏలూరు,భీమవరం జిల్లాల బ్యూరో ఇంఛార్జ్ లు , ఉంగుటూరు, పోలవరం, దెందులూరు,చింతలపూడి, కైకలూరు, నూజివీడు,ఆచంట,ఉండి, తణుకు, నర్సాపురం, తాడేపల్లి గూడెం, పాలకొల్లు, నియోజకవర్గాలకు నియోజకవర్గ ప్రతినిధులు కావలెను. ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి.

చీఫ్ ఎడిటర్ 95021 16677

ఏలూరు ELURU

| సంపుటి:01 | సంచిక:207 | శుక్రవారం | ఆగష్టు 08, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల: 3 రూ |
|---|---|---|---|---|---|---|
| Vol.No.01 | Issue No.207 | Friday | 08 August 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\- |

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



# పత్తాపారం అంటే ఏమిటీ ప్రవీణ్ సార్...?



తలలు లేసెంత వరకు వస్తే తూటాలు లేవా...
లేక తూటాకు తాళం వేరే చోట ఉందా...
నాయకుడంటే ఏ ఊరైన వెళ్లొచ్చు గా సార్...
రాజకీయాలంటేనే అన్ని వ్యాపారులుంటాయి గా బాస్
అధికారం అన్నది ఐదేళ్లు ఉంటది సార్..
అభిమానం అనేది ఆయుస్సు పోయే వరకు ఉంటది గా బాస్..
రాజకీయాలు రంగురాళ్ల కంటే హీనం అయ్యాయి గా సార్..
కడప రాజకీయాలు బాగా తెలుసు గా కోయ ప్రవీణ్ సార్..
ఫ్యాక్షన్ ప్రాంతం సార్ ప్రశాంతంగా ఉంచాలి...
పదవి వస్తే పోతే పోతది ప్రాణం పోతే రాదు గా సార్..
అక్కడ పదవులు,పార్టీ కోసం కాదు సార్..

అక్కడి నాయకుడి మీద అభిమానం అలా ఉంటది సార్..
ప్రాణం పోతే ఆ ఇంటి ఆడదాన్ని ఆవేదన ప్రమాదం సార్..
ఎక్కడ ఏ ప్రాణం పోతుందోన్నప్పుడే పోలీస్
పటిష్టంగా ఉన్నది సార్..
ప్రాంతాలని బట్టి పోలీస్ తీరు కూడా ఉండాలి సార్..
పెదవి దాటి మాటే పెద్ద ప్రమాదం తెచ్చి పెడుతుంది సార్...
పరిటాల రవన్నను పట్టపగలే పోలీసుల కళ్లెదుటే
కాల్చిచంపారుగా సార్..
ఫ్యాక్షన్ పగలు ప్రాణాలు తీస్తాయి సార్...
వివేకా హత్య ఎంత భయంకరమో చూసారుగా సార్..
ఒక్క జెడ్పీటీసీ గెలుపు ఓటమితో జగన్ కు,చంద్రబాబు కు
ఏమి కాదు సార్..
అది కేవలం స్థానికతను బట్టి ఉంటుంది సార్...
ఐపీఎస్ కదా సార్ అక్కడి ప్రజల మనోభావాలపై ఆలోచన చేయండి సార్...

మీరన్న మాటలు మామూలుగా లేవంట సార్..
మీడియా కోడై కూస్తుంది కోయ ప్రవీణ్ సార్...
సోసియల్ మీడియా సగం రెచ్చగొడుతుంది సార్..
అది శాంతి భద్రతలకు సమస్యగా మారుతుందేమో సార్..
సారీ ...సార్..ఇది కూడా తప్పయితే...
సరైన చర్యలు చేపట్టండి ..సమస్యల్ని తొక్కేయండి సార్...
కలకలం రేపుతున్నాయి సార్ కోయ ప్రవీణ్ సార్ మాటలు...
ఏమిటా మాటలు...ఎందుకలా ..

(రామమోహన్ రెడ్డి)

రాజకీయ నాయకులు అనేక వ్యాపారాలు వ్యవవహారాలు చేస్తుంటారు.అనేక రకాల కేసుల్లో ఇరుక్కుంటారు.. బైటికి వస్తుంటారు..పూలవర్షం కురిపించు కొంటారు...అక్కడక్కడ రాళ్ళ దెబ్బలు..వేరే దెబ్బలు కూడా తింటుంటారు.ఇదంతా అనాదిగా వస్తున్న ఆనవాయితీ. అయితే ఇవన్నీ కూడా ప్రజాస్వామ్య వ్యవస్థ అనేది ఏర్పడిన తొలినాళ్ల నుండి జరుగుతున్న తీరే.అయితే ఇదంతా ఒక ప్రాంతాన్ని బట్టి ఒక విధమైన వ్యవహారాలు జరుగుతూ ఉంటాయనేది అందరికి తెలిసిందే.అయితే ఈ రాష్ట్రంలో ఒక రాయలసీమ ప్రాంతంలోనే దాదాపు రెండు దశాబ్దాల క్రితం వరకు పూల వర్షం,పాల వర్షం కాకుండా రక్త వర్షం పడిందా అన్న చందాన రక్తం ఏరులై పారేది.రాజకీయ పదవి ఓ ఐదు సంవత్సరాలు ఉంటే ఆ పదవుల పందేరం లో తమ నాయకుడి కోసం పగనే ప్రాణంగా ..ప్రాణం ఉండేది పగకోసమే అన్న ధోరణి ఉండేది.ఏ క్షణం ఏ బాంబు పేలుతుందో ఏ ప్రాణం గాలికి పోతోందో తెలియని వైచిత్రి ఉండేది.కాల క్రమేణా మనుషుల జీవన ప్రమాణాలు మారడం ఆ ప్రాంతంలో పనిచేసే పోలీసు అధికారులు సాహసోపేతంగా తమ ప్రాణాలను సైతం లెక్క చేయక ముందుకు సాగిన విధానం, నాటి తరం నాయకులు మరణాలు ఇలా అనేక కారణాల వల్ల ఫ్యాక్షన్ అనేది అణచి వేయబడ్డది.కానీ ఏనాడు పోలీసు అధికారులు బహిరంగంగా ప్రజల, ఆప్రాంత నాయకుల మనోభావాలు దెబ్బతినే విదంగా పెదవి విరుపు మాటలు తూలనాడలేదని అక్షర సత్యం . సుదీర్ఘ రాజకీయ అనుభవం, ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత గా ఎక్కువ సార్లు ఉన్న అమరావతి సృష్టికర్త నారా చంద్రబాబు నాయుడు తన ప్రాణాలు పోయే పరిస్థితి వచ్చిన కూడా ఎంతో హుందాతనంగా రాజకీయ పార్టీని ,ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు.కానీ కేవలం ఒక జెడ్పీటీసీ ఉప ఎన్నిక పులివెందుల లో జరిగుతున్న తీరు అందులో భాగంగా తలెత్తిన ఘర్షణ నేపథ్యంలో శాంతియుతంగా అణచి వేయాల్సిన కర్నూలు రేంజ్ డీఐజీ మీడియా ముఖంగా చేసిన వ్యాఖ్యలు రాయలసీమ ప్రాంతంలో పెనుదుమారమే లేపుతున్నాయనే చర్చ ఆక్కడ నడుస్తోంది. తరాలు మారిన తలరాతలు ఇప్పుడిప్పుడే మారుతున్నాయి,మార బోతున్న యని తెలుస్తున్న తరుణంలో కూడా రక్తపాతానికి దూరంగా శాంతియుతంగా ప్రజాస్వామ్య బద్దంగా రాజకీయాలు చేసి ప్రజల ప్రాణాలు ఇక నైన పోకుండా చూద్దామనే భావన ఆ ప్రాంత రాజకీయ పార్టీలకు ప్రాతినిధ్యం వహించే నేతలకు లేకపోవడం అత్యంత బాధాకరం.








మిగతా 2లో..

# నేతన్నలకు 50 ఏళ్లకే పెన్షన్



**మంగళగిరిలో 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు**
**ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు**
**చేనేత కార్మికులకు 50 ఏళ్లకే పెన్షన్ అందిస్తామని ప్రకటన**
**రాజధాని అమరావతిలో చేనేత మ్యూజియం ఏర్పాటుకు హామీ**
**మరమగ్గాలకు సబ్సిడీలు, ఉచిత విద్యుత్ యూనిట్ల పెంపు**

## ప్రభుత్వ నిర్ణయాలతో 93 వేల కుటుంబాలకు ప్రయోజనం

ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి:-

చేనేత కార్మికులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేస్తూ, వారికి 50 ఏళ్ల వయసు నుంచే పెన్షన్ అందించాలని నిర్ణయించినట్లు కీలక ప్రకటన చేశారు. నేతన్నలు చిన్న వయసులోనే అనారోగ్యాల బారినపడుతున్నందునే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు చేనేతలే ప్రతీకలని ముఖ్యమంత్రి కొనియాడారు. వారి ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని పెన్షన్ వయసును తగ్గించినట్లు వివరించారు.గుంటూరు జిల్లా మంగళగిరిలో జరిగిన 11వ జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజధాని అమరావతిలో చేనేత వస్త్ర వైభవాన్ని చాటిచెప్పేలా ఒక ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక ఉపాధి కల్పిస్తున్న చేనేత రంగానికి తమ ప్రభుత్వం ఎప్పుడూ మద్దతు ఇస్తుందని తెలిపారు. గతంలో 55,500 మంది కార్మికులకు రూ. 27 కోట్ల రుణాలు అందించామని, 90,765 కుటుంబాలకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించామని గుర్తు చేశారు.

మిగతా 2లో..




# ఆస్ట్రేలియాలో హిందీ భాషా వ్యాప్తి... ప్రొఫెసర్ ను సత్కరించిన భారత ప్రభుత్వం

ఆస్ట్రేలియాలో హిందీ భాషకు ప్రాచుర్యం
మాజీ ప్రొఫెసర్ పీటర్ ఫ్రీడ్‌లాండర్‌కు గౌరవం
భారత ప్రభుత్వ బహుమతిని అందజేసిన కాన్సుల్ జనరల్



ఐసీసీఆర్ పత్రికలో వ్యాసం రాసినందుకు ఈ పురస్కారం
ఆసీస్‌లో హిందీ బోధన, ప్రసారాలు పెరిగాయన్న ప్రొఫెసర్
భారత కాన్సుల్ జనరల్‌కు పుస్తకాన్ని బహూకరించిన పీటర్

2లో

# చేనేత కళాకారుల ఆదాయం రెట్టింపు చేస్తా: మంత్రి నారా లోకేశ్

మంగళగిరిలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు
చేనేత కార్మికులు కాదు, కళాకారులంటూ మంత్రి లోకేష్ ప్రశంస
యువగళంలో ఇచ్చిన హామీలను నెరవేర్చామని వెల్లడి



ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి:-

చేనేత కార్మికులను కేవలం కార్మికులుగా కాకుండా, అద్భుతమైన డిజైన్లు సృష్టించే కళాకారులుగా గౌరవిస్తానని, వారి ఆదాయాన్ని రెట్టింపు చేయడమే తన లక్ష్యమని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. మంగళగిరిలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం తన అదృష్టమని ఆయన పేర్కొన్నారు. గురువారం నాడు మంగళగిరి ఆటోనగర్‌లోని వీవర్ శాల వద్ద నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చేనేత ఉత్పత్తుల స్టాళ్లను, మగ్గాలను పరిశీలించారు.

మిగతా 2లో..

ప్రజాభూమి


## బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది... అందరి లెక్కలు సరిచేస్తాం: కేటీఆర్

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

రాబోయే రెండున్నరేళ్లలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని... అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. రేవంత్ రెడ్డి పాలన విచిత్రంగా ఉందని... ఏం చేస్తున్నారో ఆయనకే అర్థం కావడం లేదని అన్నారు. యూరియా కోసం రైతులు కష్టపడాల్సి వస్తోందని చెప్పారు. రాష్ట్రంలో భూముల విలువలు పడిపోయాయని అన్నారు. బీఆర్ఎస్ పాలనా సమయంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని ఐఏఎస్ అధికారులు అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ఐఏఎస్ అధికారులు రాజకీయాలు మాట్లాడటం సరికాదని అన్నారు. తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

# సంపాదకీయం

## డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం.. భారతీయ వలస కుటుంబాలకు తీవ్ర ఆర్థిక భారం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీసుకున్న నిర్ణయం భారతీయ వలస కుటుంబాలకు పెద్ద షాక్. భారతదేశం నుంచి దిగుమతి అయ్యే బంగారం , ప్లాటినం ఆభరణాలపై 57% దిగుమతి సుంకం విధించారు. ఈ కొత్త పాలసీ, వ్యక్తిగతంగా ఆభరణాలను తీసుకువచ్చినా లేదా అమెరికాలో ప్రదర్శనల నుండి కొనుగోలు చేసినా వర్తిస్తుంది. ఇది అమెరికాలో స్థిరపడిన భారతీయుల జేబులపై తీవ్ర ప్రభావం చూపనుంది.ఈ కొత్త సుంకం వల్ల ధరలు ఎలా పెరుగుతాయో ఒక ఉదాహరణతో చూద్దాం. ఒక నెక్లెస్ ధర సాధారణంగా $20,000 (సుమారు రూ. 16.5 లక్షలు) ఉంటే, ఇప్పుడు దానిపై అదనంగా 57% సుంకం కట్టాలి. అంటే, నెక్లెస్ ధర $31,400 (సుమారు రూ. 26 లక్షలు) అవుతుంది. ఇది మధ్యతరగతి కుటుంబాలకు భారీ భారం. ముఖ్యంగా పెళ్లిళ్లు, పండుగలు మరియు సంప్రదాయ పెట్టుబడుల కోసం ఆభరణాలు కొనుగోలు చేసేవారికి ఇది పెద్ద ఇబ్బంది.

ఈ నిర్ణయం కేవలం కొనుగోలుదారులకే కాకుండా, వ్యాపారులకు కూడా నష్టాలను తెచ్చిపెడుతుంది. ప్రతి సంవత్సరం $2 బిలియన్ల విలువైన భారత బంగారు ఆభరణాల వాణిజ్యంపై ఇది తీవ్ర ప్రభావం చూపుతుంది. అమెరికాలో ఉన్న చిన్న వ్యాపార జ్యువెలర్స్ , భారతీయ వలస వ్యాపారులు దీని వల్ల ఎక్కువగా నష్టపోతారు. ఈ కొత్త నిబంధనల నేపథ్యంలో పరిశ్రమ నిపుణులు కొన్ని సూచనలు ఇస్తున్నారు. మీరు విదేశీ ప్రయాణం చేసే ముందు ఆభరణాలపై ఉన్న కస్టమ్స్ నిబంధనలను పూర్తి వివరాలు తెలుసుకోండి. అమెరికాలోని జ్యువెలరీ దుకాణాల్లో కొనుగోలు చేసేటప్పుడు, మీరు చెల్లించే ధరలో సుంకం కలిసి ఉందా లేదా అని అడగండి. ప్రస్తుతానికి పెద్ద మొత్తంలో ఆభరణాలు కొనుగోలు చేయడాన్ని వాయిదా వేసుకోవడం మంచిది. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఇప్పుడు ఆభరణాల ఖరీదు కేవలం బంగారం ధరపైనే కాకుండా, కొత్తగా విధించిన 57% సుంకంపై కూడా ఆధారపడి ఉంటుంది. ఈ పరిణామాలు వలస భారతీయుల ఆర్థిక ప్రణాళికలపై దీర్ఘకాలిక ప్రభావం చూపనున్నాయి.

# పత్తాపారం అంటే ఏమిటీ ప్రవీణ్ సార్...?

మొదటిపేజీ తరువాయి

పదవులు ఉంటే ఉంటాయి..పోతే పోతాయి ప్రాణాలు పోతే ఏ పోలీసు కానీ ఏ ప్రజాప్రతినిధులు కానీ ఏ రాజకీయ పార్టీ అధినాయకత్వం కూడా తిరిగి తీసుకరాలేదని అనేక విధాలుగా తెలియ వస్తున్న అభిమానం అన్న మూర్ఖపు అలవాటు తో అశాంతియుత వాతావరణం లోకి వెళ్తున్నారు ఆ ప్రాంత ప్రజలు. అలాంటి నేపథ్యంలో అల్లర్లు గొడవలు జరిగాయి... అనేక మంది ప్రతిపక్ష పార్టీ నాయకులు ప్రచారం కోసం ఒక ఊరు ఏమిటీ అనేక ఊరు లు వస్తారు.అందువల్ల ఆది పత్తాపారం అని ,తాము లేకుంటే తలకాయ లు లేచిపోయేవి అన్న కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ చేసిన వ్యాఖ్యలు వివిధ సామాజిక మాధ్యమాల్లో, పలు పత్రికలు, మీడియా లో,సోసియల్ మీడియాలో ట్రోల్ అవ్వడం చూసి ఆవేశపూరిత వాతావరణం కు కారణం కావచ్చన్న ఆవేదన చెందుతు న్నారు రాజకీయ విశ్లేషకులు. తలలు తెగి పడిన దృశ్యాలు చూసి తల్లఢిల్లీ పోకుండా ఇంకొక తల తీసేద్దామని అనే మొండి రోజుల్లో ఉన్న వారంతా కూడా తుపాకీ దెబ్బకు తలవంచి తమ స్వభావాన్ని మార్చుకున్నారు. మరి ఈనాడు తలలు పోయెంత పరిస్థితి వుండేదని చెప్పడం కూడా పోలీసులు వైఫల్యాలను ఎత్తి చూపడం కాదా అన్నది ఆలోచన చేయా ల్సిన ఉంటుందనేది మెజార్టీ ప్రజల భావన.అసలు రాయల సీమ రక్త చరిత్ర కు మూలమైన నాయకులే రాష్ట్ర విభజన తరువాత ఒకే పార్టీ కండువాలు కప్పుకుని రాజకీయాలు చేస్తుంటే ఇక పగలు ప్రతీకారం అనేవి ఉన్న వాటిని కూకటి వ్రేళ్ళతో పెకిలించే పోలీసు బాస్ అలాంటి వ్యాఖ్యలు చేయడం కొంత వరకు మంచిది కాదేమో అన్న భావన వ్యక్తమవుతున్నాయి.ఈ ఉప ఎన్నికల్లో గెలుపు ఓటములు అనేవి ఏ రాజకీయ పార్టీ కి పెద్దగా ఒనగూరేదేమి ఉండదని ఆయా పార్టీల అధినేతలకు బాగా తెలుసు.కాకపోతే వర్తమాన రాజకీయ పరిస్థితులు చాలా భిన్నంగా మారిపోయాయన్నది కూడా బాగా అవగతమే. అయినా ప్రజాస్వామ్య వ్యవస్థలో కేవలము ప్రజలు వారికి నచ్చితేనే ఆనాటి పరిస్థితి ని బట్టి నాయకుడిని ఎంచుకుంటారు తప్ప ఎవరు ఎన్ని చేసినా ప్రజాతీర్పు ఎవరు కూడా ఊహించనిది. అందుకు అనేక ఉదాహరణలు చెప్పుకొవచ్చు. వైఎస్ రాజశేఖరరెడ్డి మరణాంతర పరిస్థితులలో రాష్ట్ర విభజన తరువాత లక్షకోట్ల అవినీతి పరుడని వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ని పదహారు నెలలు జైలు లో ఉంచారు.. ప్రతిపక్ష నేతగా మెజార్టీ సబ్యులతో పార్టీ నిలబడింది. రాజధాని లేని రాష్ట్రం కోసం రాత్రి పగలు అమరావతి కోసం అత్యంత సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని అంతర్జాతీయ స్థాయి అమరావతి కావాలా8 అనుకొన్నాడు కానీ ప్రజలు వైసీపీ మీ అధిక మెజారిటీతో అందలం ఎక్కించారు. ముఖ్యమంత్రిగా జగన్ సంక్షేమ పథకాల రూపంలో లక్షల కోట్ల ప్రజాదనాన్ని పప్పులు బెల్లం లాగా ప్రజలకు పంచారు. చంద్రబాబు నాయుడుని జైల్లో పెట్టాడు పదకొండు సీట్లకు పరిమితం అయ్యారు. అయితే అదే పలితం రేపు ఉంటుందా అంటే గ్యారంటీ ఇవ్వలేని స్థితిలో ప్రజాస్వామ్యం ఉంది.మరి అలాంటప్పుడు చరిత్ర తెలిసిన పెద్ద స్థాయి పోలీసు అధికారులు ప్రజలు ముందు పెద్ద హుందాగా ఉండాలని కోరుకుంటున్నట్లు అక్కడి ప్రజల ద్వారా వెల్లడి అవుతుంది. కావున ఆయా ప్రాంత ప్రజల మనో భావాలు దెబ్బతినకుండా రక్తపాతంతో తడిసి ముద్దయి ఇప్పుడిప్పుడే శాంతి మొక్కలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీసుల పాత్రే చాలా కీలకమని కూడా చెప్పాలి. రాజకీయ ముఖ చిత్రం లో వైఎస్ వివేకా మరణం, నాటి పరిటాల రవన్న మరణం బలమైన పోలీస్ ఉండగానే జరిగిన దురదృష్టకర పరిస్థితి నుంచి ప్రజలను పూర్తిగా మారుతున్న పరిణామ క్రమంలో నేటి రాజకీయ నాయకులు మళ్ళీ గతంలో కి నెత్తివేయబడుతున్నారా లేక నెట్టి వేయ బడతారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే కొన్ని పార్టీల నేతల ,నాయకుల తీరు ఆలా కనిపిస్తున్న పరిస్థితులు చూస్తునే ఉన్నాము కాబట్టి సెంటిమెంట్ కోసం చావును కొని తెచ్చుకునే సామాన్య ప్రజలు ఇంకా ఉండటం ఆయా కుటుంబాలకు దురదృష్టం నేతలకు అదృష్టం కాబట్టి అధికారుల ఆలోచన ధోరణి అప్పటి పరిస్థితిని బట్టి చర్యలు తీసుకోవాలని అభ్యర్థన మేరకే ప్రజల కోసం ప్రజాభూమి అందిస్తున్న ప్రజాభిప్రాయ కథనం. అంతే తప్ప ఏ ఒక్కరిని కించ పరచడమో లేక సంతోషపరచడమో ఇక్కడ ముఖ్యం కాదని మా అభిప్రాయం. ప్రాంతం బట్టి ప్రజల అభిప్రాయం ఒక్కొక్క విదంగా ఉంటుందనేది ప్రజాభూమి పాఠకులకు తెలియజేస్తున్న అంశం.

## ఆస్ట్రేలియాలో హిందీ భాషా వ్యాప్తి... ప్రొఫెసర్‌ను సత్కరించిన భారత ప్రభుత్వం

న్యూఢిల్లీ:ఆస్ట్రేలియాలో హిందీ భాషాభివృద్ధికి, దాని వ్యాప్తికి విశేష కృషి చేస్తున్న ఆ దేశ మాజీ ప్రొఫెసర్‌ను భారత ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. ఆస్ట్రేలియన్ నేషనల్ యూనివర్సిటీ (ఏఎన్‌యూ) మాజీ ప్రొఫెసర్ అయిన పీటర్ ఫ్రీడ్‌లాండర్‌కు, మెల్బోర్న్‌లోని భారత కాన్సుల్ జనరల్ సుశీల్ కుమార్ ఒక ప్రత్యేక బహుమతిని అందజేశారు.ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రీసెర్చ్ (ఐసీసీఆర్) ప్రచురించే 'గగనాంచల్ విశేషాంక్' అనే త్రైమాసిక పత్రికలో పీటర్ ఫ్రీడ్‌లాండర్ ఒక వ్యాసం రాశారు. ఆస్ట్రేలియాలో హిందీ భాష వినియోగం ఏ విధంగా పెరుగుతోందో ఆ వ్యాసంలో ఆయన వివరించారు. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని ప్రకటించింది. ఈ సందర్భంగా కాన్సుల్ జనరల్ సుశీల్ కుమార్ మాట్లాడుతూ, ఆస్ట్రేలియాలో హిందీ ప్రచారానికి పీటర్ చేస్తున్న కృషిని ఎంతగానో అభినందించారు. అనంతరం పీటర్ ఫ్రీడ్‌లాండర్ తాను ఆంగ్లంలోకి అనువదించిన 'ది సాంగ్స్ ఆఫ్ దయా బాయ్' అనే పుస్తకాన్ని కాన్సుల్ జనరల్‌కు బహూకరించారు. ఈ సమావేశ వివరాలను మెల్బోర్న్‌లోని భారత కాన్సులేట్ కార్యాలయం 'ఎక్స్' వేదికగా పంచుకుంది.తన వ్యాసంలో ప్రొఫెసర్ పీటర్ ఆస్ట్రేలియాలోని అన్ని రాష్ట్రాల్లో హిందీ బోధన అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. ముఖ్యంగా న్యూ సౌత్ వేల్స్‌లో 'కమ్యూనిటీ స్కూల్స్', విక్టోరియాలో వీఎస్ఎల్ వంటి సంస్థల ద్వారా హిందీ నేర్పిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా, ఎస్‌బీఎస్ ఛానల్.. టీవీ, రేడియో, ఇంటర్నెట్ వంటి మూడు మాధ్యమాల్లో హిందీ కార్యక్రమాలను ప్రసారం చేస్తోందని వివరించారు. కాన్‌బెర్రా నగరంలోని 'రేడియో మన్‌పసంద్' వంటి ఎన్నో కమ్యూనిటీ ఇంటర్నెట్ రేడియో సేవలు కూడా అందు బా టులో ఉన్నాయని ఆయన తన వ్యాసంలో ప్రస్తావించారు.భారత్, ఆస్ట్రేలియా మధ్య ప్రజా స్వామ్య విలువలు, ఆర్థిక భాగస్వామ్యం, ఉన్నత స్థాయి చర్చల వంటి అంశాల పునాదిగా బలమైన ద్వైపాక్షిక సంబంధాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. 2020లో ఇరు దేశాలు తమ సంబంధాలను 'వ్యూహాత్మక భాగస్వామ్యం' నుంచి 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచుకున్నాయి.

## బ్రాహ్మణి కట్టిన చీర చూసి 90 మంది కొన్నారు.. ఇదే చేనేత గొప్పతనం!: మంత్రి నారా లోకేశ్

ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి:-

"నా భార్య బ్రాహ్మణి కట్టుకున్న చేనేత చీర బాగుందని, అది ఎక్కడ కొన్నారని ఆరా తీసి మరీ ఒకే దుకాణంలో 90 మంది కొనుగోలు చేశారు. ఇదే చేనేత కళకు ఉన్న ఆదరణ, దానికున్న శక్తికి నిదర్శనం" అని రాష్ట్ర ఐటీ, మానవ వనరులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఉద్ఘాటించారు. కేవలం ఒక్క చీర ఇంతమందిని ఆకర్షించిందంటే, మంగళగిరి వస్త్రాలకు సరైన ప్రచారం కల్పిస్తే ప్రపంచ మార్కెట్‌ను శాసించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నాడు మంగళగిరిలో ఏర్పాటు చేసిన వేడుకల్లో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చేనేత కళాకారుల నైపుణ్యానికి సెల్యూట్ చేస్తున్నానన్నారు. తాను ఎవరినైనా కలిసినప్పుడు బహుమతిగా ఇవ్వాల్సి వస్తే, మంగళగిరి చేనేత వస్త్రాలనే అందిస్తానని, తద్వారా వాటి ఖ్యాతిని మరింత పెంచుతానని హామీ ఇచ్చారు."చేనేత కార్మికులు నాకు ఓటు వేసిన ప్రజలు మాత్రమే కాదు, నా కుటుంబ సభ్యులు. యువగళం పాదయాత్రలో వారి కష్టాలను కళ్లారా చూశాను. అందుకే వారికి ఇచ్చిన మాట ప్రకారం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారి ఆదాయం 30 శాతం పెరిగేలా చర్యలు తీసుకున్నాం" అని లోకేశ్ గుర్తుచేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే సొంత నిధులతో వారిని ఆదుకున్నానని, ఇప్పుడు ప్రభుత్వంలో ఉండి వారి బాగోగులు చూడటం తన బాధ్యత అని స్పష్టం చేశారు. వారు తన దృష్టిలో కార్మికులు కాదని, కళాకారులు అని అభివర్ణించారు. ఇప్పుడు ట్రిపుల్ ఇంజన్ సర్కార్ పనిచేస్తోందని లోకేశ్ వ్యాఖ్యానించారు. "కేంద్రంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇక్కడి గల్లీలో మీ సేవకుడిగా నేను.. ముగ్గురం కలిసి మంగళగిరి రూపురేఖలు మారుస్తాం" అని భరోసా ఇచ్చారు. చేనేతలతో పాటు నియోజకవర్గంలోని స్వర్ణకారులను కూడా అన్ని విధాలా ఆదుకుంటామని, వారి సమస్య లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. చేనేత యోధుడు స్వర్గీయ ప్రగడ కోటయ్య జయంతిని అధికారికంగా నిర్వహించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయబోమని లోకేశ్ పునరుద్ఘాటించారు.

## నేతన్నలకు 50 ఏళ్లకే పెన్షన్: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

ఈ మద్దతును మరింత విస్తరిస్తూ మరమగ్గాల కార్మికులకు కూడా ప్రభుత్వం అండగా నిలుస్తుందని చంద్రబాబు ప్రకటించారు. మరమగ్గాలకు 50 శాతం సబ్సిడీతో రూ. 80 కోట్లు కేటాయిస్తున్నామని, వారికి ఈ నెల నుంచే 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తామని వెల్లడించారు. భవిష్యత్తులో దీనిని 500 యూనిట్లకు పెంచుతామని హామీ ఇచ్చారు. ఈ చర్యల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 93 వేల చేనేత, మరమగ్గాల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేశ్, సవితతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, చేనేత సంఘాల నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చేనేత కళాకారుల ఆదాయం రెట్టింపు చేస్తా: మంత్రి నారా లోకేశ్

మొదటిపేజీ తరువాయి



ఈ కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడుతూ, "దారానికి రంగు వేయడం నుంచి చీర నేసే వరకు నేతన్నలు పడే కష్టం నేను ప్రత్యక్షంగా చూశాను. అందుకే వారిని చేనేత కళాకారులుగా పిలుస్తున్నాను" అని అన్నారు. 2019 ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ, మంగళగిరి ప్రజలు తనను సొంత కుటుంబ సభ్యుడిలా ఆదరించారని గుర్తుచేసుకున్నారు. ఆ ఓటమి తనలో కసి పెంచిందని, ఐదేళ్లు ప్రజలకు అండగా నియోజకవర్గంలోనే పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే చేనేతలను ప్రోత్సహించడానికి 873 రాట్నాలను ఉచితంగా అందించామని, కరోనా కష్టకాలంలోనూ అండగా నిలిచామని లోకేశ్ వివరిం చారు. వీవర్ శాల ఏర్పాటు, టాటా తనేరా సంస్థతో ఒప్పందం వంటి చర్యల ద్వారా ఇప్పటికే చేనేతల ఆదాయం 30 శాతం పెరిగిందని, అయితే వారి ఆదాయం రెట్టింపు అయ్యేవరకు తాను సంతృప్తి చెందనని అన్నారు. స్వర్ణకారుల సంక్షేమం కోసం కూడా ప్రత్యేక సంఘం ఏర్పాటుచేసి ఆరోగ్య బీమా, ఆర్థికసాయం అందించినట్లు తెలిపారు. యువగళం పాదయాత్రలో చేనేతలను దత్తత తీసుకుంటానని చెప్పిన మాటను కొందరు ఎగతాళి చేశారని, కానీ చేనేత రంగాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతోనే ఆ నిర్ణయం తీసుకున్నానని లోకేశ్ ఉద్ఘాటించారు. తన కుటుంబం మంగళగిరి చేనేత వస్త్రాలనే వినియోగిస్తుందని, జాతీయ నేతలను కలిసినప్పుడు మంగళగిరి శాలువాలనే బహూకరిస్తానని చెప్పారు.

యువగళంలో చేనేతలకు ఇచ్చిన హామీలైన త్రిఫ్ట్ ఫండ్ పునరుద్ధరణ, చేనేత భరోసా కింద రూ.25వేల ఆర్థిక సాయం, స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు వంటి హామీలను సీఎం చంద్రబాబు సహకారంతో నెరవేర్చామని లోకేశ్ ప్రకటించారు.ముఖ్యమంత్రి సహకారంతో మంగళగిరి నియోజకవర్గంలో సుమారు 200 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని లోకేష్ వివరించారు. 31 కమ్యూనిటీ హాళ్లు, మోడల్ లైబ్రరీ, నాలుగు లేన్ల రహదారి, 100 పడకల ఆసుపత్రి, భూగర్భ డ్రైనేజ్, జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్, ఎయిమ్స్ అభివృద్ధి వంటి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పద్మశాలీ సామాజిక వర్గానికి చెందిన నందం అబద్దయ్య, తమ్మిశెట్టి జానకమ్మ, చిల్లపల్లి శ్రీనివాసరావు వంటి వారికి రాష్ట్రస్థాయి పదవులు ఇచ్చి తగిన గుర్తింపు కల్పించామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి ఎస్. సవిత, సుచిత్ర ఎల్లా, పంచుమర్తి అనూరాధ, తమ్మిశెట్టి జానకీదేవి, పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## భారత యువత మధ్యానికి భానిస అవుతుందా..?

న్యూఢిల్లీ:సినిమాకెళ్లినా.. అంతెందుకు సీరియల్ చూడాలనుకున్నా మొదట కనిపించేది కన్జమ్షన్ యాడ్. లిక్కర్ తీసుకోకండి, స్మోకింగ్ చేయకండి అనే కనిపిస్తుంది. ఇది చూసి జనం మారుతారనే లక్ష్యంతో దీన్ని ముందుగా ప్రదర్శిస్తారు. సినిమా రన్నింగ్ లో కూడా ఆల్కహాల్, స్మోకింగ్ ఉన్న చోట కిల్స్, ఆరోగ్య కరమైన హెచ్చరికలు వేస్తుంటారు. అయితే ఇది చూసిన జనం మానేస్తారనడం ఎంత వరకు నిజమో తెలియదు కానీ. నేడు పెరగుతున్న లిక్కర్ వియోగాన్ని చూసి వైద్యులు, ఆరోగ్య నిపుణులు మాత్రం ఆందోళన చెందాల్సి వస్తుంది.ఇటీవల ఒక సర్వేలో సంచలన విషయాలు వెలువడ్డాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆల్కహాల్ వాడకం తగ్గిందట. ఇది సంతోషించే విషయమే కానీ భారత్ కు మాత్రం కాదు. ఎందుకంటే అంతటా తగ్గుతున్నా.. భారత్ లో మాత్రం పెరుగుతుందంట. మారుతున్న జీవనశైలి దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తోందని సర్వేలు చెప్తున్నాయి. భారత్ ప్రస్తుతం ఎదుగుతోంది. ఆర్థిక పరంగా వరల్డ్ లోనే ఐదో స్థానంలో కొనసాగుతోంది. సగటు వ్యక్తి సంపాదన కూడా కొంతలో కొంత వరకు పెరిగింది. దీంతో యువత మద్యం వైపు చూస్తున్నారు. పెరుగుతున్న పని ఒత్తిడి కూడా కొంత కారణం కావచ్చన్న వార్తలు వినిపిస్తున్నాయి. ప్రపంచంలోనే ఇండియా కార్మిక శక్తిలో పెద్దది. ఇక్కడి జనాభా ప్రపంచంలోనె నెంబర్-1 కాబట్టి కార్మికులు కూడా ఎక్కువ, ఇందులో భారతీయ యువత శ్రమశక్తిని నమ్ముకుంటారు. అందుకే వీదేశాలలో ఇండియన్ వర్కర్స్ కు విలువ ఎక్కువ ఉంటుంది. వారికి ఇచ్చే వేతనం మాత్రం తక్కువగానే ఉంటుంది. ఎక్కువ వర్క్, తక్కువ వేతనం, దీనికి తోడు ఇండియన్స్ కుటుంబానికి ఎక్కువ విలువలిస్తారు. కాబట్టి పండుగలు, కుటుంబ పరమైన ఫంక్షన్లు కూడా వీటికి కారణమని కొందరు చెప్తారు. ఏది ఏమైనా గ్లోబల్ గా ఆల్కహాల్ కన్జమ్షన్ తగ్గుతున్నా.. భారత్ లో మాత్రం పెరగడం కొంత ఇబ్బందులకు దారం తీస్తుంది.

## జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యునిగా ఎన్నికైన గంకల కవిత అప్పారావు యాదవ్



ప్రజాభూమి విశాఖ ప్రతినిధి

నగర అభివృద్ధికి స్టాండింగ్ కమిటీ సభ్యునిగా సహకరిస్తానని గంకల హామీ తనను ప్రోత్సహించి స్టాండింగ్ కమిటీ సభ్యునిగా ఎన్నుకున్న కార్పొరేటర్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన గంకల

జీవీఎంసీలో బుధవారం జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో జీవీఎంసీ 48వ వార్డు కార్పొరేటర్ జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు యాదవ్ ఘనవిజయం సాధించారు. కూటమి తరుపున బరిలోకి దిగిన గంకల కవితా అప్పారావు యాదవ్ కు 57 ఓట్లతో స్టాండింగ్ కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మేయర్ పీలా శ్రీనివాస్ గంకల కవితా అప్పారావు యాదవ్ కు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతో విశాఖ అభివృద్ధి తధ్యమని, తనపై నమ్మకం ఉంచి తనను స్టాండింగ్ కమిటీ సభ్యునిగా ఎన్నుకున్నందుకు విశాఖ అభివృద్ధికి సహకరిస్తానని, తనను నమ్మి తనకు ఓటు వేసిన జీవీఎంసీ కార్పొరేటర్లకు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## పరమ పవిత్రం రక్షా బంధన్‌సోదరభావానికి స్ఫూర్తిదాయకం

### బ్రహ్మకుమారీస్ సేవలు ప్రశంసనీయం

### నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ



ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

సోదర భావాన్ని పెంపొందించడంతో పాటు, ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రతబాగ్చీ పిలుపునిచ్చారు. గురువారం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధులు ఏర్పాటు చేసిన రక్షా బంధన్ వేడుకల్లో పోలీస్ కమిషనర్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. రక్షాబంధన్ అంటేనే అత్యంత ముఖ్యమైన పర్వదినమని, ప్రతి ఇంట శుభం జరిగేందుకు ఎక్కువ మంది ఈ వేడుకలను నిర్వహించుకుంటారన్నారు. ప్రతి ఒక్కరూ మంచి ఆలోచనలతో ముందుకు సాగినప్పుడు సమాజంలో ఘర్షణలకు, వివాదాలకు అవకాశం ఉండదన్నారు. తనను గుర్తుంచుకుని బ్రహ్మకుమారీస్ రక్ష కట్టడం సంతోషం కలిగిస్తుందన్నారు. విశిష్ట అతిధిగా హాజరైన ప్రముఖ సంఘ సేవకులు కమల్ బెయిడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిధి మేరకు సహయ కార్యక్రమాలు అందించాలన్నారు. తనకు రక్షా బంధన్ వేడుకలంటే ఎంతో సెంటిమెంట్‌తో కూడుకున్నదన్నారు, సోదర భావానికి రక్షా బంధన్ ప్రతీకగా నిలుస్తుందన్నారు. బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు బికె రామేశ్వరి, శివలీల మాట్లాడుతూ ప్రతీ ఏటా రక్షా బంధన్ వేడుకలు జర్నలిస్టుల నుంచే ప్రారంభించడం అనవాయితీగా వస్తుందన్నారు. ఏజ్ కేర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఎన్,ఎస్ రాజు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, సీనియర్ పాత్రికేయులు ఆర్.నాగరాజు పట్నాయక్ తదితరలంతా మాట్లాడుతూ సమాజంలో బ్రహ్మకుమారీస్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ప్రతి పండగను జర్నలిస్టులతో జరుపుకోవడం అత్యంత అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా అతిధులతో పాటు, పెద్ద ఎత్తున జర్నలిస్టులకు రాఖీలు కట్టి లడ్డూ మిఠాయిలు. జ్ఞాపికలను అందజేశారు.

## గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్రతో విశాఖపట్నం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు మర్యాదపూర్వక భేటీ

ప్రజా భూమి ప్రతినిధి అనకాపల్లి



విశాఖపట్నం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర నివాసానికి మేయర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి రావడంతో పీలా శ్రీనివాసరావుని అభినందించి మళ్ళ సురేంద్ర శాలువా కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా అనకాపల్లి జీవీఎంసీ పరిధిలో ఉన్న కొన్ని ప్రధాన సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ప్రధాన సమస్యలను త్వరగా పరిష్కరించేలా కృషి చేయాలని మళ్ళ సురేంద్ర కోరారు.త్వరలో స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ,టీడీపీ ఇంచార్జ్ పీలా గోవింద్ సత్యనారాయణతో మాట్లాడి అభివృద్ధి కార్యక్రమాలు చేపడదామని అన్నారని రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర తెలిపారు.

## కాంచీపురం వరమహాలక్ష్మి వస్త్ర షోరూం ప్రారంభం

### ముఖ్యఅతిథిగా తుడా చైర్మన్





ప్రజా భూమి, తిరుపతి

తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కాంచీపురం వరమహాలక్ష్మి బట్టల షోరూం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి హాజరయ్యారు.. ఈ సందర్భంగా షోరూం అధినేత ప్రసాద్, మేనేజర్ రాజశేఖర్ రెడ్డి లు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని ఘనంగా ఆహ్వానించి సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ప్రధాన శిష్యులు శ్రీ రామానుజ జీయర్ స్వాములవారు డాలర్స్ దివాకర్ రెడ్డిని ఆశీర్వదించి శాలువతో సత్కరించారు. శ్రీవారి పాదాల చెంత 70వ షోరూమ్ ను ప్రారంభించిన పరమహాలక్ష్మి ధినేతలకు డాలర్స్ దివాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. మన్నికైన వస్త్రాలు సరసమైన ధరలకు అందించి తిరుపతి ప్రజల అభిమానాన్ని చురగొనాలని కోరారు.

## చేనేత కార్మికులకు కంటి వైద్య చికిత్సలు అందించడం నాకెంతో తృప్తిని ఇచ్చింది

### రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ సంకారపు నరసింహులు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



చేనేత కార్మికులకు కంటి వైద్య చికిత్సలు అందించడం నాకెంతో తృప్తిని, సంతోషాన్ని కలిగించిందని జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ సంకారపు నరసింహులు తెలిపారు.ఈ సందర్భంగా జాతీయ చేనేత దినోత్సవంను పురస్కరించుకొని పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల తన క్లినిక్ లో 35 మంది చేనేత కార్మికులకు కంటి వైద్య చికిత్సలతో పాటు ఉచితంగా మందులను కూడా పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఇటువంటి కార్యక్రమం చేపట్టడం పట్ల చేనేత కార్మికులు కూడా తమ కృతజ్ఞతలను తెలియజేశారు.

## మగ్గంనేసే నేతన్నలను ఘనంగా సత్కరించిన జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం పట్టణం జాతీయ చేనేత కార్మికుల దినోత్సవం సందర్భంగా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలుమండలం దుర్గాడ గ్రామం నందు గల శ్రీ మార్కండేయ చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయ సంఘం ఆవరణలో జాతీయ చేనేత కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సన్మానసభ కార్యక్రమానికి జ్యోతుల శ్రీనివాసు ముఖ్యాతిథిగా హాజరైయి ముందుగా భవ్ననారాయణస్వామి వారి పోటోకు దండ వేసి నమస్కరించి అనంతరం దుర్గాడ గ్రామ చేనేత సంఘం పెద్దల సమక్షంలో నేటికీ మగ్గంపై వస్త్రాలు నేసే కార్మికులను గుర్తించి 65 మందిని ఈ సభలో జ్యోతుల శ్రీనివాసు శాలువాతో సత్కరించి,సన్మాన పత్రాలను,జ్ఞాపకలను అందజేశారు.ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ భారతదేశంలో చేనేతరంగం అనేది అతి పురాతనమైనటువంటి అని నేడు చేనేత కార్మికులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం అందించాలనే మంచి ఉద్దేశంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఏర్పడిన కూటమిప్రభుత్వం చేనేత కార్మికులకు జీఎస్టీ పన్నులను రద్దు చేయడం జరిగిందని అదేవిధంగా ప్రతి చేనేతకార్మికులకు నెల నెల పెన్షన్ ఇవ్వడం, వారికి అనగా మగ్గం,దారాలు కొనుగోలుకు సంబంధించి ప్రత్యేక రాయితీలను ఇవ్వడం జరుగుతుందని అన్నారు.కావున ప్రతి నేతకార్మికుడు కూడా ఏ విధమైన ఆందోళన చెందనవసరం లేదని వారిని ఆదుకోవడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అదే విధంగా జాతీయస్థాయిలో బిజెపి ప్రభుత్వం కూడా నేతన్నలను కాపాడుతుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దుర్గాడ గ్రామ చేనేత సొసైటీ కార్యదర్శి తీడ నాగరాజు,చేనేత సొసైటీ పెద్దలు చేసెట్టి సూర్యనారాయణ,బేతా సత్యనారాయణ,మాడెం నాగేశ్వరరావు,వట్టూరి సత్యనారాయణ, ఒపప్పు నారాయణ,చేసెట్టి పార్వతి,పంపన బాగ్యలక్ష్మి,కొల్లు మంగ,ముద్దన నాగమణి,దుర్గాడ గ్రామ జిల్లా పరిషత్ చెర్మన్ శాఖ నాగేశ్వరరావుటనాగుఊ, గ్రామపంచాయతీవార్డు సభ్యులు గుండ్రా సీతరాం,విద్యాకమిటి మాజీ చైర్మన్ కందా శ్రీను,గ్రామ జనసేన పార్టీ నాయకులు మొగిలి శ్రీను,గాది చంద్రరావు,జ్యోతుల శివ,సఖినాల రాంబాబు,శాఖ సురేష్,జీలకర్ర సూరిబాబు,కొప్పుల చక్రదర్,కాపారపు వెంకటరమణ(పూసలు),జ్యోతుల సీతరాంబాబు,రావుల వెంకన్న,మేడిబోయిన శ్రీను,ఆకుల అర్జున్,మెడిబోయిన సత్యనారాయణ,జ్యోతుల వాసు,అయినవిల్లి శ్రీను,పోలం త్రిమూర్తులు,జ్యోతుల గోపి,అయినవిల్లి వీరబాబు,మంతిన గణేషు తదితరులు పాల్గొన్నారు.

## పాత గేయ క్షేత్రంలో కోనేరులో శ్రావణ శుక్రవారంతో పుణ్య స్థానాల ఆశ్రయించిన మహిళలు

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో రెండవ శ్రావణ శుక్రవారం కావడంతో పిఠాపురంలోని పాపగయక్షేత్రంలో కోనేరులో పుణ్య స్థానాల ఆశ్రయించిన మహిళలు.శ్రావణ శుక్రవారం రెండవ వారం కావడంతో పూజా సామాన్లు కొనడానికి వచ్చిన మహిళలు కు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పలేదు. మహిళలు దైవంగా భావించి దుర్గాదేవి అమ్మవారి రూపములో మహాలక్ష్మి గా భక్తిశ్రద్ధలతో శ్రావణమాసం రోజున శ్రావణ శుక్రవారం ఇంటిల్లపాది ఉపవాసంతో భక్తిశ్రద్ధలతో పూజలు జరుపుకుంటారు పిఠాపురం ఉప్పాడ సెంటర్ కోటగుమ్మం కూరగాయల మార్కెట్ సెంటర్ వరకు రద్దీగా ట్రాఫిక్ రద్దీగా ఉండడంతో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు టౌన్ ఎస్ఐ మణికుమార్ సిబ్బంది ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా మహిళలకు ఇబ్బంది కలక్కుండగా ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## మధ్యనిషేధ ఉద్యమ రూపకర్త దూబగుంట రోషమ్మ వర్ధంతి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం రూరల్ మంగితుర్తి దూబగుంట రోషమ్మ కలలుగన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి ఇచ్చే ఘనమైన నివాళులని మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ ఎన్. సూర్యనారాయణ అన్నారు, గురువారం మధ్యాహ్నం మంగితుర్తి గ్రామం బి. టి. ఆర్ పేటలో దూబగుంట రోషమ్మ వర్ధంతి ఘనంగా నిర్వహించారు, తొలుత ఆమె చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ ఎన్. సూర్యనారాయణ మాట్లాడుతూ 1990లో సారా వ్యతిరేక ఉద్యమం ఉప్పెనగా మారడానికి రోషమ్మే కారణమని ఆయన అన్నారు, నెల్లూరు జిల్లాలోని ఆమె స్వగ్రామం దూబగుంట నుంచి ఆమె పూరించిన సారా వ్యతిరేక ఉద్యమ శంఖం తరువాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతట విస్తరించిందన్నారు, ఈ క్రమంలో ఆమెకు ఎన్నో అడ్డంకులు ఎదురయ్యని సారా మాఫియా ఆగడాలు,పోలీస్ కేసులు, పెద్దల బెదిరింపులతో తట్టుకుని ఉద్యమంలో ముందుకు సాగారని అన్నారు, రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో పర్యటించి మహిళల్లో చైతన్యం తీసుకొచ్చారని కొనియాడారు, 1994 నాటి ఎన్నికల సందర్భంగా టిడిపి అధికారంలోకి వస్తే సంపూర్ణ మద్య నిషేధం అమలు చేస్తామని ఆనాటి టిడిపి అదినేత ఎన్టీఆర్ ప్రకటించడానికి రోషమ్మ పోరాటమే ప్రధాన కారణమని అన్నారు, ఇచ్చిన మాట ప్రకారం 1995 జూన్ ఒకటి నుంచి సంపూర్ణ మద్యనిషేధం అమలు చేస్తున్నామని ప్రకటిస్తూ ఎన్టీఆర్ తొలి సంతకం చేశారని అన్నారు, ఈ ప్రకటనలతో రాష్ట్రంలో ఉన్న మహిళలు ఆనందం వ్యక్తం చేశారని,ఆ ఆనందం ఎంతోకాలం నిలవలేదని అన్నారు, 1997 అనంతరం అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికార పగ్గాలు చేపట్టాక మద్యనిషేధాన్ని ఎత్తివేసారని దీనిపై ఆమె పలు మార్లు అసంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు, మహిళలందరూ ఆమె ఆశయ సాధన కోసం మద్యనిషేధంకై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ మండల కన్వీనర్ వనపర్తి సూర్యనారాయణ, కెవిపిఎస్ జిల్లా సెక్రెటరీ కే. సింహాచలం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డెక్కల లాజరు, మహిళలు సిమ్మ, శ్రీలక్ష్మి, పెంకెవనుగులమ్మ, నూకరాజు, లక్ష్మి, పోలవరపు రత్నం, కుమారి పాల్గొన్నారు.

## నా జీతం మీ జీవితానికి అంకితం అంటూ తన 2,10,000/- జీతాన్ని అనాధ పిల్లల కోసం వెచ్చిస్తున్న పవన్ కళ్యాణ్ ఆదర్శనీయుడు



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ నా జీతం మీ జీవితానికి అంకితం అంటూ తన జీతాన్ని అనాధ పిల్లల కోసం వెచ్చిస్తున్న పవన్ కళ్యాణ్ ఆదర్శనీయుడు అంటూ కొనయాడిన దేవుడి బిడ్డలుపిఠాపురం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సెంట్రల్ కమిటీ పిఠాపురం నియోజవర్గంలో ప్రముఖంగా 10 మంది క్రియ సభ్యత్వం వాలంటీర్లు చేతుల మీదుగా 42 మంది అనాధ పిల్లలకు 5000/%-% రూ చెక్కులను అందించడం జరిగింది.చేబ్రోలు,దుర్గాడ, తాటిపత్రి,వన్నెపూడి,చిన్న జగ్గంపేట,చెందుర్తి,మల్లం,గ్రామాలలో వారికి మొదటి రోజు అందించడం జరిగింది.అలాగే మరుసటి రోజు పిఠాపురం పట్టణం మరియు కొత్తపల్లి మండలంలో పలు ప్రాంతాలలో మిగిలిన పిల్లలకు ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ



సందర్భంగా పిల్లలు మాట్లాడుతూ తమ భవిషతుకు పనన్ కళ్యాణ్ ఆయన వచ్చే 2,10,000/%-% జీతంతో మా జీవితాలకు పునాది వేస్తున్నారు అని అన్నారు.వారిని చూసుకొనే గార్డెన్ కూడా ఇనాళ్ళు వీరిని చూసుకోవడం చాలా బారంగా ఉంది అని,ఇప్పుడు ఈ పిల్లలని చూసుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆర్థికంగా వారి ఎదుగుదలకు ఎంతో తోరపాటున ఇస్తున్నారని ఇలా చూసి నాయకుడిని మేము ఎప్పుడో చూడలేదని ఇకా ముందు చూస్తాము లేదో అని,మా లాంటి కుటుంబాలకు దేవుడులా కనిపిస్తున్నాడని అన్నారు.ఈ కార్యక్రమంలో క్రియ సభ్యత్వం వాలంటీర్లు ఓదూరి కిషోర్, బుర్ర దివ్య రాజు,జ్యోతుల శ్రీనివాస్, ఓరుగంటి పెద్దకాపు, పెంకె జగదీష్, చెల్లుబోయిన సతీష్ కుమార్, దొడ్డి దుర్గాప్రసాద్, మస్తా వెంకట తాతారావు, శెట్టి వెంకటేశ్వరరావు,సూర్య నికిల్,సెంట్రల్ టీమ్ కమిటీ సభ్యులు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చంద్రబాబు నాయుడు కి లోకేష్ కి కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం చేనేత కార్మికులు తో వర్మ

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో నేడు జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా రాజావారి కోట ఆవరణలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మరియు చేనేత సోదరులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, మరియు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మాట్లాడుతూ చేనేత రంగం గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో కుదేలైంది. తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిపోయింది. 'నేతన్న నేస్తం' పేరు చెప్పి అప్పటివరకు మనం ఇస్తున్న అన్ని ప్రోత్సాహకాలను రద్దు చేశారు. సొంత మగ్గం వున్నవారికే నేతన్న నేస్తం అన్నారు. ఆప్కో ద్వారా కొనుగోళ్లు ఆపేశారు. నూలు-రంగుపై సబ్సిడీ ఎత్తేశారు. పావలా వడ్డీ రుణాలు, సబ్సిడీలు లేకుండా పోయాయి. గత ప్రభుత్వం మీకు చేసిన నష్టాన్ని పూడ్చేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.

ఈ రోజు నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. హ్యాండ్లూమ్ కు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్. మరమగ్గాలకు నెలకు 500 యూనిట్లు పూర్తిగా ఉచితం. దీని ద్వారా హ్యాండ్లూమ్స్ లో 93,000, పవర్ లూమ్స్ లో 50 వేల కుటుంబాలకు లబ్ధి. ఈ ఉచిత విద్యుత్ కోసం ఏడాది కి రూ.190 కోట్లు ఖర్చు పెడుతున్నామని అన్నారు. అలాగే ఎన్నికల్లో మాటిచ్చినట్లు చేనేత ఉత్పత్తులపై విధించిన 5 శాతం జీఎస్టీ ని రీఎంబర్స్ చేస్తాం. దీనికి రూ.15 కోట్లు ఖర్చు అవుతుందనీ, 5 కోట్లతో థ్రిఫ్ట్ ఫండ్ పొదుపు నిధి ఏర్పాటు చేస్తున్నామని, దీంతో 5,386 మందికి ప్రయోజనం చేకూరుతుందనీ అన్నారు. నేతన్నకు 50 ఏళ్లకే పింఛన్ మొదలుపెట్టింది కూటమి



ప్రభుత్వామని, పింఛన్లు రూ.4,000కు పెంచడంతో 92,724 మంది నేతన్నలకు లబ్ది కలుగుతుందనీ, ఏడాదికి రూ.546 కోట్లు ఖర్చు చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.అదే విధంగా 2014-19 సమయంలో జమ్దాని నేతకు చిన్న పిల్లలు అవసరం అయితే ఎందుకనగా చిన్న పిల్లలు వ్రేళ్ళు సన్నగా ఉంటేనే నేతకు ఉపయోగం ఉంటుంది. అలంటి సమయంలో లేబర్ డిపార్ట్మెంట్ ఇబ్బంది పెడతుంటే ఈ విషయంపై నేను ఎమ్మెల్యేగా అసెంబ్లీలో మాట్లాడం జరిగిందని, శాశ్వతంగా లేబర్ డిపార్ట్ నుండి ఒత్తిడి లేకుండా చేయడం జరిగింది. ఉదయం పూట స్కూల్, ఇంకొక పూట పని చేసేలా అవకాసం కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నేత కార్మికులు టిడిపి నాయకులు వీవర్స్ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి! కారం దారయ్య

ప్రజా భూమి, వేలేరుపాడు



ఈనెల 9న జరగనున్న ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు ఏపీ జిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కారం దారయ్య పిలుపునిచ్చారు. గురువారం పార్టీ కార్యాలయంలో పిట్ట ప్రసాద్ అధ్యక్షతన ఏపీ జిఎస్ మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఏపీ జి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ఈనెల తొమ్మిదో తేదీ జరిగే అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ,ఆదివాసీలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై సమరసిల పోరాటాలు చేయాలని, ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు పరిష్కరించాలని, 170 చట్టాన్ని అమలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పిట్టా వీరయ్య, బంధం అర్జున్, కంగాల గంగరాజు, తాటి దుర్గారావు, కరటం వెంకటేశ్వర్లు ,సోడే ప్రసాద్ మడకం దుర్గారావు ,మచ్చ చంద్ర రావు పాల్గొన్నారు.

## కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు క్రీడా పరికరాలు అందజేత

ప్రజాభూమి, కామవరపుకోట



కామవరపుకోట జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ స్కూలు నందు స్థానిక కామవరపుకోట గ్రామంలో ప్రముఖ వ్యాపారవేత్త కొండూరి రామకృష్ణ హైస్కూలు లో క్రీడా పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమంనకు హై స్కూల్ ప్లస్ స్కూలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి ఎస్ గవరరాజు మరియు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ క్రీడా పరికరాలు బహుకరించిన దాతగారిని ప్రశంసించినారు. వారింకా ఇలాంటి సేవలు ఎన్నో మా పాఠశాలకు చేయాలి అన్నారు. దాత కొండూరి రామకృష్ణ మాట్లాడుతూ మేము పూర్వం నుండి కూడా ఈ రకంగా విద్యను ప్రోత్సహించడంలో ముందడుగులో ఉంటాము అన్నారు. అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి మేము ఎల్లవేళలా సహాయ సహకారములు అందిస్తామని వారి సహృదయాన్ని చాటుకున్నారు. ఈ ఆటల పరికరములు బహూకరించినటువంటి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గవరరాజు మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల స్టాఫ్ సెక్రటరీ ఎన్ సత్యనారాయణ, మరియు గ్రామ పెద్దలు కొనకళ్ళ అంజిబాబు,వాకసర్ల ప్రసాద్ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్యామల పాల్గొన్నారు.

## ముమ్మరంగా సాగుతున్న ఆడమిల్లి డైవర్షన్ పనులు

ప్రజాభూమి, కామవరపుకోట



ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఏలూరు– జంగారెడ్డిగూడెం మధ్య అడమిల్లి వద్ద కూలిపోయిన వంతెన డైవర్షన్ పనులు చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించడంతో వేగం పుంజుకున్నాయి. ఇప్పటికే విద్యుత్ శాఖ డైవర్షన్ పనులకు అడ్డుగా ఉన్న 16 విద్యుత్ స్తంభాలను తొలగించారు. దాంతో ఆర్ అండ్ బి శాఖ రోడ్డు డైవర్షన్ పనులను వేగవంతం చేశారు. సోమవారం నాటికీ వంతెన డైవర్షన్ పనులు పూర్తి చేసి వినియోగంలోనికి తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు.

## బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన జనసైనికులు

ప్రజాభూమి, వేలేరుపాడు



కుటుంబ యజమానులను కోల్పోయి నిరాశ్రయులుగా మిగిలిన రెండు కుటుంబాలకు గురువారం జనసైనికులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ విధంగా రుద్రం కోట గ్రామానికి చెందిన గోపి జగ్గారావు శివకాశి పురం గ్రామానికి చెందిన గద్దల స్రవంతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు గణేష్ల ఆదినారాయణ, పొట్ల మోహన్, దేవి రెడ్డి సుధాకర్, కొవ్వాల క్రాంతి కుమార్ లు ఉన్నారు.

## ఉద్యోగులకు రావలసిన రాయితీలను వెంటనే ఇవ్వాలి:

### ఏపీ జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.




గురువారం స్థానిక రెవిన్యూ భవనంలో నిబద్ధతతో కూడిన ఏపీ జేఏసీ అమరావతి లోని సభ్య సంఘాల నాయకులతో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశానికి ఏపీజేఏసీ జిల్లా అధ్యక్షులు కె.రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్రంలో ఉద్యోగులకు రావాల్సిన రాయితీలను వెంటనే చెల్లించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన గ్రాట్యుటీ,ఐ ఆర్,తోపాటు పిఆర్ కమిషనర్ను ఏర్పాటు చేసి ఉద్యోగులకు సంబంధించిన అన్ని సమస్యలను నివేదిక రూపంలో తీసుకొని అందరికీ న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమరావతి జేఏసీ నాయకుడు దామోదర్ మాట్లాడుతూ ఉద్యోగులు ఏ ఒక్కరి దయ దాక్షిణ్యాల మీద ఉద్యోగంలో చేరలేదని కష్టపడి సంపాదించుకున్నామని తెలిపారు. ఈనెల 23, 24 తారీకుల్లో విజయవాడలో జరిగే రాష్ట్ర ఏపీ జేఏసీ నాయకులు సమావేశం జరుగుతుందని దీనిపై ప్రభుత్వం ఆలోచించుకొని ఉద్యోగుల డిమాండ్లపై ప్రకటన చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. లేనిపక్షంలో రెవెన్యూ ఉద్యోగులు తీసుకునే ప్రతి చర్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. మహిళా సంఘం నాయకురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు కొన్ని ప్రత్యేక రాఖీలు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మరి వాటితో పాటు ఉద్యోగులకు రావాల్సిన బకాయిలన్నిటిని చెల్లించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## శ్రీ సోమేశ్వర జనార్ధన స్వామి హుండీ ఆదాయం రూ.10, 50,655/-

భీమవరం ప్రజాభూమి.




శ్రీ సోమేశ్వర జనార్ధన స్వామి వారి దేవస్థానం హుండీలు గురువారం లెక్కించారు. రూ 10, 50,655/– లు వచ్చినట్లు ఆలయ ఈవో రామకృష్ణంరాజు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో కొనితివాడ కార్యనిర్వహణాధికారి కర్రి శ్రీనివాసరావు ఆలయ కార్య నిర్వహణ అధికారి డి. రామకృష్ణంరాజు గ్రామస్తులు సేవా సభ్యులు,స్టేట్ బ్యాంక్ సిబ్బంది పాల్గొని ఉన్నారు. శ్రీ స్వామివారి నిత్య అన్నదానం హుండీ రూ. 18,886 రూపాయలు వచ్చింది..148 రోజులకు గాను ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

## తప్పుడు సమాచారం వ్యాప్తి నియంత్రణ కోసం కేంద్రప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంది

### ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ లిఖిత పూర్వక సమాధానం.

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



తప్పుడు సమాచారం వ్యాప్తి, నియంత్రణ కోసం కేంద్రప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుందని పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా లోక్ సభలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర సమాచార మరియు ప్రసార శాఖ మరియు పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ తెలిపారు.?ప్రింట్ మీడియా, టీవీ, డిజిటల్ మీడియాలకు తగిన నిబంధనలు ఉన్నాయని మంత్రి వెల్లడించారు. తప్పుడు సమాచారం (ఫేక్ న్యూస్) మన సామాజిక సౌహార్ద్రాన్ని దెబ్బతీసే అవకాశం ఉందని, ?భారతదేశ సార్వభౌమత్వం, సమగ్రత, రక్షణ, భద్రత మరియు ప్రజా శాంతి కోసం "సమాచార సాంకేతిక చట్టం 2000", సెక్షన్ 69%ూ% ప్రకారం ప్రభుత్వం అవసరమైన ఆదేశాలను జారీ చేసి ఆయా వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ఖాతాలు మరియు పోస్టులను బ్లాక్ చేస్తుందని కేంద్రమంత్రి స్పష్టం చేశారు.?ఇదే సందర్భంలో ప్రైవేట్ సంస్థలకు ఫ్యాక్ట్ చెక్ చేసే అధికారాన్ని ప్రభుత్వం ఇచ్చిందనే ప్రచారం అవాస్తవమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ఫ్యాక్ట్ చెక్ యూనిట్ ను 2019 నవంబరులో సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖలోని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో లో ఏర్పాటు చేశామని కూడా మంత్రి వివరించారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణీలు,బాలింతలకు అవగాహన కలిగించాలి

### తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



తల్లి పాలు ప్రాముఖ్యతపై జిల్లాలోని ప్రతీ గర్భిణీ, బాలింతలకు అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి చెప్పారు. తల్లి పాల వారోత్సవ కార్యక్రమాలలో భాగంగా స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేసే పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం గర్భిణీలకు పౌష్టికాహారం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే బిడ్డకు తల్లి ముర్రిపాలు తప్పనిసరిగా పట్టించాలన్నారు. తల్లిపాలు త్రాగే పిల్లల్లో రోగనిరోధకశక్తి పెంపొందుతుందన్నారు. తల్లిపాలు అందించడంవల్ల బిడ్డతో పాటు తల్లికి కూడా ఉపయోగాలున్నాయన్నారు. తల్లి బిడ్డకు పాలు ఇవ్వడంవల్ల ఆక్సిటోసిన్ అనే సహజమైన హార్మోన్ విడుదల అవుతుందని, దీనికరణంగా తల్లికి ప్రసవ అనంతరం ఒత్తిడి లేకుండా ఉంటుందన్నారు. అంతేకాక తల్లిపాలు ఎక్కువ నెలలు అందించిన తల్లులకు బ్రెస్ట్ కాన్సర్ ప్రమాదం తక్కువగా ఉంటుందన్నారు. తల్లిపాల లోనే అన్నిరకాల పోషకాలు ఉంటాయని, పుట్టిన సమయం నుండి 6 నెలల వరకు తల్లిపాల సంరక్షణ సరిపోతుందని, ఎటువంటి ఘన ,ద్రవ ఆహారాలు ఇవ్వనవసరం లేదన్నారు. కంగారూ శిశు రక్షణ విధానం తల్లి మరియు బిడ్డ మధ్య భావోద్వేగ బంధాన్ని బలపరుస్తుందన్నారు. తల్లిపాల ప్రాముఖ్యత,తల్లి ఒడిలో బిడ్డ వెచ్చగా ఉండేలా కంగారూ శిశు రక్షణ విధానం, తదితర శిశు సంరక్షణాలపై అంగన్వాడీ పరిధిలోని ప్రతీ గర్భిణీ, బాలింతలకు అంగన్వాడీ సిబ్బంది తెలియజేయాలన్నారు. రక్తహీనత, పోషకాహారలోపం వంటివి లేకుండా అంగన్వాడీ సిబ్బంది, ఏఎన్ ఎం లు చూడాలని, వ్యాధినిరోధక టీకాలు ఎప్పటికప్పుడు వేయిస్తూ, ఆరోగ్య పరీక్షలు చేయిస్తూ ఉండాలన్నారు. ప్రసవం అయిన 6 నెలల వరకు ఇంట్లో భర్త, అత్తమామలు బిడ్డతల్లికి ఇంటిపనుల్లో ఆసరాగా ఉండేలా అంగన్వాడీ సిబ్బంది అవగాహన పరచాలన్నారు. జిల్లాలోని బస్టాండ్లు, సినిమా హాళ్లు, మాల్స్, తదితర పబ్లిక్ ప్రదేశాలలో బ్రెస్ట్ ఫీడింగ్ రూమ్ లు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు .ఐసిడిఎస్ పీడీ పి .శారద మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లి పాలు ప్రాముఖ్యతపై జిల్లాలోని ప్రతీ గర్భిణీ, బాలింతలకు అవగాహన కలిగిస్తున్నామన్నారు. జిల్లాలో 24 బ్రెస్ట్ ఫీడింగ్ రూమ్ లు ఉన్నాయని, మరికొన్ని ఏర్పాటుకు ఆలోచన చేస్తామన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ లు పద్మావతి, తులసి, లీగల్ అడ్వైజర్ రాఘవమ్మ, అంగన్వాడీ సూపర్వైజర్లు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## మార్గదర్శిగా నమోదు స్వచ్ఛందమే..

### పి–ఫోర్ పై అవగాహన లేకుండా ప్రజలకు వక్రభాష్యం చెప్పే ప్రచారాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు...

### ఇన్చార్జి జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి.

భీమవరం ప్రజాభూమి



అత్యంత పేద వర్గాలను సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా ఉన్నతంగా నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పిఫోర్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అట్టడుగు స్థాయిలో ఉన్నవారిని బంగారు కుటుంబాలుగా నామకరణ చేసి, సేవా హస్తం అందించే వారిని మార్గదర్శిలుగా పిలవడం జరుగుతుందన్నారు. బంగారు కుటుంబాలను ఆదుకోవడంలో మార్గదర్శల ఎంపిక పూర్తిగా స్వచ్ఛందంగానే జరుగుతోందన్నారు. మార్గదర్శిలు నమోదుకు ఏ విధమైన ఒత్తిడి లేదన్నారు. ఆర్థిక అసమానతలు మరింతగా తగ్గితేనే సమాజానికి హితువుగా ఉంటుందనే ఉద్దేశంతోనే పి4 ను చేపట్టడం జరిగిందన్నారు. ఈరోజు బంగారు కుటుంబంలో సాయం పొందినవారే రేపు మార్గదర్శిగా కావచ్చు అన్నారు. మార్గదర్శిలుగా నమోదైన వారు బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని వారి కుటుంబ అవసరాలకు అనుగుణంగా ఆర్థిక వనరులు సమకూర్చుడం లేదా నైపుణ్య శిక్షణ ఇచ్చి ఆ కుటుంబాలను ఆర్థికంగా పైకి తీసుకురావడం, తదితర మార్గాల ద్వారా సహాయాన్ని, సేవలను అందజేయవచ్చు అన్నారు. పి4 కార్యక్రమంపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఎన్ఆర్ఐ లు, పారిశ్రామికవేత్తలు, వైద్యులు, పెద్ద అక్వా రైతులు, భూస్వాములు, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యములు, ఇతర ఆర్థికంగా ఉన్నత వర్గాలకు చెందిన వారికి గత 15 రోజులుగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పి4 కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేస్తూ పూర్తి అవగాహన కలగచేయడం జరుగుచున్నదన్నారు. ఈ అవగాహన సమావేశాలలో భాగంగా జన్మభూమికి, వారు నివసించే ప్రాంతానికి, పేద వర్గాలకు సేవ చేయాలనే ఆలోచన కలిగిన వారు మార్గదర్శులుగా నమోదు కావచ్చని సూచించడం జరిగిందన్నారు. ఏ ఒక్కరూ కూడా నిర్బంధంగా మార్గదర్సులుగా నమోదు కావాల్సిన అవసరం లేదన్నారు. ఆర్థికంగా ఉన్నత స్తితిలో ఉన్నావారు, లేక వారి ఇష్టానుసారం స్వచ్ఛందంగా మార్గదర్సులుగా నమోదు చేసుకోని వారికీ నచ్చిన బంగారు కుటుంబములనే దత్తతు తీసుకోవచ్చని సూచించారు. ఆసక్తి కలిగిన వారు మార్గదర్శకులుగా http://zeropovertyp4.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు కావచ్చునని సూచించారు. మార్గదర్శిగా వివిధ రకాల సేవలను అందించవచ్చని, ఆర్థికంగా ఒక్కటే కాదని, సేవా తత్పరతతో చేసే ఏ కార్యక్రమం అయినా నిర్వహించవచ్చు అన్నారు. ఒక సారి వెబ్ సైట్ లోని సేవలను పరిశీలిస్తే ఏ సేవలను మీరు ఎంచుకోవచ్చునో అవగాహన వస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పి4 ను అత్యంత ప్రతిష్టాత్మకంగా ఒక లక్ష్యంతో చేపట్టడం జరిగిందని, ప్రభుత్వ లక్ష్యాన్ని వక్రీకరించి ఎవరు ప్రచారం చేయవద్దని ఇంచార్జ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆ ప్రకటనలో కోరారు.

## అఖిలభారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఆదివాసి దినోత్సవం.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



ఈనెల 9 వ తేదీన అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఆదివాసి దినోత్సవం సభ జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మల సురేష్ పిలుపునిచ్చారు. స్థానిక రామ నరసయ్య భవనంలో గురువారం ఆదివాసి దినోత్సవ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఆదివాసీలు తరతరాలుగా ఆర్థికంగా ,సామాజికంగా, సాంస్కృతికంగా , వెనకబడి చీకట్లో మగ్గుతున్నారని అన్నారు. ఆదివాసి గిరిజన ప్రజల అస్తిత్వం దెబ్బతీయడం కోసం , అటవీ ప్రాంతంలో ఉన్న ఖనిజ సంపదలను, భూములను, అటవీ సంపదలను కారు చవకగా కార్పోరేట్ పెట్టుబడిదారులకు కట్టబెట్టడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని విమర్శించారు. ఇటీవల దేశంలో ఆపరేషన్ కగార్, తీసుకువచ్చి అడవి నుండి ఆదివాసీలను గెంటివేసే కార్యక్రమాల్ని చేపట్టారన్నారు. అడవిలో జీవిస్తున్న ఆదివాసీలపై వివిధ రకాలగా దాడులు నిర్వహిస్తూ అనేకమంది ఆదివాసీలను హత్యలు గావిస్తున్నారని దుయ్యబట్టారు. ఆదివాసీలకు రక్షణగా ఉండవలసిన చట్టాలు 1/70, పేసా, అటవీ హక్కుల చట్టం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ 5వ షెడ్యూల్ ప్రాంతంలో అభివృద్ధి పేరుతో ఆదివాసీలను నిర్వాసితులు చేస్తూ తీవ్ర అన్యాయానికి గురి చేస్తున్నారని అన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల నిర్వాసితులైన ఆదివాసి గిరిజన ప్రజలకు ఇప్పటికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని అన్నారు. నిర్వాసిత కాలనీలు అభివృద్ధికి నోచుకోవడం లేదని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో నిర్దిష్టంగా ఆదివాసి గిరిజన ప్రజలు జీవిస్తున్న ప్రాంతంలో రహదారులు, మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, త్వరితగతిన నిర్మాణాలు చేయాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందుల కొరత, ఆదివాసి గిరిజన ప్రజలలో మలేరియా , టైఫాయిడ్ , డెంగు లాంటి విష జ్వరాలు విలయతాండం చేస్తా ఉంటే ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని అన్నారు. గిరిజన విద్యార్థులకు తల్లికి వందనం పూర్తిస్థాయిలో రాలేదని అన్నారు. వ్యవసాయ రంగంలో గిరిజన రైతులకు ఉచితంగా ఎరువులు ,పురుగుమందులు, విత్తనాలు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 9న ఆదివాసీ దినోత్సవ సభ బుట్టాయిగూడెంలో నిర్వహిస్తున్నామని ఆదివాసి ప్రజలు అందరూ పాల్గొని, ఆదివాసి దినోత్సవ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు కారం రాఘవ,, క లు ము. రాముడు , రాజు, ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) నాయకులు తగరం బాబురావ, కన్నారావు, వెంకన్న బాబ, తదితరులు పాల్గొన్నారు.

## స్మశానానికి ప్రహరీ గోడ నిర్మించి షెడ్ నిర్మాణం చేసి మంచినీటి కుళాయి ఏర్పాటు చేయండి..

### అధికారులు వేడుకున్న ప్రజలు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడు గ్రామంలో ప్రగతి కాలేజీ వెనుక ఎస్సీ ఎస్టీ బీసీ కులాల సంబంధించి స్మశానం ఉంది. అయితే అందులో చనిపోయిన వారిని సమాధులు నిర్మిస్తారు. కాబట్టి చని పోయిన వారి కూడా వచ్చే జనాలకి ఎటువంటి నీడ లేక చాలా ఇబ్బందులు గురవుతున్నారు. ఎండ తీవ్రంగా ఉండటం వలన కానీ వర్షం పడితే ఎక్కడికి వెళ్లాలో తెలియక ప్రజలు చాలా ఇబ్బంది ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంది. ఈ స్మశానంలో చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేసి దానిలో ఒక షెడ్డు నిర్మించి దానికి వాటర్ కులాయి సదుపాయం కల్పించాలని పిసిసి సభ్యులు ధరణాలకోటశ్రీను ఆధ్వర్యంలో ప్రజలు ప్రత్తిపాడు తహసిల్దార్ వారి కార్యాలయంలో గురువారం తహశీల్దార్ కి మండల అభివృద్ధి అధికారి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇరుగులు చక్రం స్వర్ణ పూడి కోటేశ్వరరావు . మోర నాగేంద్ర ముప్వల అప్పన్న సలాది దొరబాబు పాల్గొన్నారు.



# దేశ వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగ్ అభియాన్

## మండల బిజెపి నూతన ఇంచార్జి ఏనుగు ధర్మరాజు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి వి యన్ మాధవ్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా బీజేపీ అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు సూచనలు అనుసరించి,నియోజక వర్గ ఇంచార్జ్ కుండల సాయి కుమార్ యాదవ్ అనుమతితో ఏలేశ్వరం మండలం సిరిపురం లో బీజేపీ నాయకుల సమావేశం బిజెపి ఆధ్వర్యం లో దేశ వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 3 నుండి ఆగస్ట్ 15 వరకు జాతీయ జెండా పండుగ నిర్వహిస్తున్నట్లు బీజేపీ సీనియర్ నాయకులు కొల్లా శ్రీనివాస్ అన్నారు.ప్రతి ఇంటి పై మన జాతీయ జెండాను ఎగుర వేసి ప్రజలు జాతి సమైక్యతను చాటాలని తెలిపారు. గురువారం సిరిపురం లో జరిగిన బీజేపీ సమావేశం లో ఏలేశ్వరం మండలం బీజేపీ ఇంచార్జ్ గా నూతనంగా నియమితులైన ఏనుగు ధర్మరాజు ను అభినందించారు.మండలం లో బీజేపీని మరింత బలోపేతం చేయాలని జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ధర్మరాజు ను ఆదేశించారు.మండల యువ మోర్చ అధ్యక్షులు గరికి నాగు ఆధ్వర్యం లో మండల నూతన కమిటీ సభ్యులను ప్రకటించడం జరిగినది. మండల ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి వెంకట రమణ ప్రధాన కార్యదర్శులుగా కర్రి బాబీ, గెద్దం సత్తిబాబు, మండల ఎస్సీ మోర్చ అధ్యక్షులుగా ఏడిద రాజు, సోషల్ మీడియా ప్రతినిధిగా కొల్లూరి సుబ్బారావు , మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా కోట నూక రాజు లను కాకినాడ జిల్లా బీజేపీ అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ఆదేశాలతో నియమిస్తున్నట్లు నాగు తెలిపారు. వీరికి కొల్లా శ్రీనివాస్ బీజేపీ కండువాలు వేసి అభినందించి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

# గోదావరి తూర్పు డెల్టా చైర్మెన్ మురాలాశెట్టి సునీల్ కుమార్ కలిసిన పెద్దాడ డిసి సానశ్రీను

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో పిఠాపురం ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో పిఠాపురం జన సేన పార్టీ కార్యాలయం నందు గోదావరి తూర్పు డెల్టా ఛైర్మెన్ మురాలాశెట్టి సునీల్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దాడ డిసి సాన శ్రీను.అనంతరం వారితో కొంతసేపు మాట్లాడుతూ రైతులకు పంట కాల్వల పూడిక తీత వల్ల రైతులకెంతో మేలు జరుగుతుందని వారికి తెలిపారు.

# పెనూయేలు ప్రార్ధనా సహవాసం ద్వారా కొండ ప్రాంతాలలో 38వ ఉచిత వైద్య శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం పట్టణంలోని పెనూయేలు ప్రార్థనా సహవాసం ద్వారా కొండ ప్రాంతాలలో 38వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పెనూయేలు మందిరం పాస్టర్ గారైన ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో సంఘ విశ్వాసుల సహకారంతో ఉచిత వైద్యం మరియు అక్కడి ప్రజలకు నిత్యావసర సరుకులు అందించారు.డా ప్రశాంత్ ఉచిత వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో సంఘ కాపరులు సంఘస్తులు అధిక సంఖ్యలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ముద్రగడ త్వరగా కోలుకోవాలని కోరుతూ సాయినాధునికి పూజలు చేసిన ఉత్తర కంచి ప్రజలు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



మాజీ మంత్రి వైసిపి పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఉత్తరకంచి గ్రామంలో సాయినాధునికి వైసిపి నాయకులు ముద్రగడ అభిమానులు పూజలు నిర్వహించారు. ముద్రగడ పద్మనాభం ఎమ్మెల్యేగా మంత్రిగా ఎంపీగా పదవులు చేసినప్పుడు ప్రత్తిపాడు నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదని అటువంటి నాయకుడు త్వరగా కోలుకొని ప్రత్తిపాడు నియోజకవర్గంలో ప్రజలకు సేవలు అందించాలని అభిమానులు ముద్రగడ చేసిన సేవలను కొనియాడారు.

# వెల్దుర్తి గ్రామంలో సిమ్మా అబ్బులకు తక్షణమే ఇల్లు నిర్మించాలని జనసేన నాయకుల బాధ్యత

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం ఉన్న ప్రజలు అదృష్టవంతులు పిఠాపురం శాసన సభ్యులు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అడుగు జాడల్లో ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు ఆలోచనలతో నియోజకవర్గ అధివృద్ధి ఎనలేనిది వారి చేసే సహాయ సహకారాలు పేదప్రజల ప్రజలకు గుండెల్లో ఆనందం పొంగిపోతుంది అన్నారు.ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని వారు దృఢమైన సంకల్పంతో వెల్దుర్తి గ్రామంలో సిమ్మా అబ్బులుకు తక్షణమే ఇల్లు నిర్మించాలని నాయకులకు బాధ్యతలు మరియు ధననీ ఇచ్చి త్వరగా ఇంటినీ నిర్మించాలని జనసేన నాయకులైన వై.హరిబాబు,డా.బి.ఎన్.రాజ్, గోపూ సురేష్ కు బాధ్యతలు అప్పగించారు.ఈ కార్యక్రమంలో యనకొండ సత్యనారాయణ,గొర్ల బాబ్జీ, సిమ నాని జనసేన నాయకులు జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# జువ్వల జగ్గయ్యమ్మ ని పరామర్శించిన ముదునూరి మురళి కృష్ణం రాజు

ప్రజా భూమి ప్రతినిధి ప్రతిపాడు



ప్రతిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన మాజీ వైస్ సర్పంచ్ జువ్వల సత్యనారాయణ తల్లి జగ్గయ్యమ్మ కి ఇటీవల కాలుకి గాయం అయ్యింది వారిని పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని కాకినాడ సూర్య గ్లోబల్ హాస్పిటల్ లో జాయిన్ చేసి ఆపరేషన్ నిమిత్తం మెరుగైన వైద్యం కోసం డాక్టర్స్ ను సంప్రదించచారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు అండ్ నరసాపురం పార్లమెంటు పరిశీలకులు అండ్ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు పాల్గొనగా ఈ కార్యక్రమంలో బొల్లు నాగేశ్వరరావు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భారత దేశ వస్త్ర సంప్రదాయం ప్రపంచానికే ఆదర్శం

## ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సునీత

ప్రజా భూమి ప్రతినిది ఏలేశ్వరం



ప్రిన్సిపల్ డా. డి. సునీత ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏలేశ్వరమందు జాతీయ చేనేత దినోత్సవన్ని గురువారం సాంస్కృతిక విభాగం ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా . డి. సునీత, ప్రిన్సిపల్ అద్యక్షత వహించి జాతీయ చేనేత దినోత్సవం యొక్క ప్రాదాన్యతను వివరించారు. భారత స్వాతంత్ర్యోద్యమములో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత అని, చేనేత రంగం ప్రాచీన వారసత్వంగా మనకు వస్తుందని, పోచంపల్లి, బనారసి, వెంకటగిరి, గద్వాలు,జందాని, కాంచీపురం, ధర్మావరం, ఉప్పాడ వంటి ప్రాంతాలు చేనేత వస్త్రాలకు పేరుగాంచిన ప్రాంతాలని, మన దేశంలోని గ్రామీణ మరియు పాక్షిక గ్రామీణ ప్రాంతాలలో జీవనోపాధికి ముఖ్యమైన వనరు. అత్యధిక మహిళా జనాభా ఈ రంగంలో పనిచేస్తున్నారని. ఇది మహిళా సాధికారతను నేరుగా ప్రస్తావించే రంగం, మొత్తం నేత కార్మికులు మరియు అనుబంధ కార్మికులలో 70 శాతం కంటే ఎక్కువ మంది మహిళలు ఉన్నారు. మన చేనేత కార్మికులు నేసే వస్త్రాలు ఖండాంతర ఖ్యాతి సంపాదించాయని. 2018 సంవత్సరంలో తెలంగాణ లో తయారు చేసిన జాతీయ జెండాను ఒక్క కుట్టుకూడా లేకుండా అశోక స్తంభం లో ఉండే 24 పోచాలు కూడా కుట్టులేకుండా మగ్గం తోను అదే విదంగా అగ్గిపెట్టెలో ఇమిడిపోయే చీరను తయారు చేసే సామర్ధ్యం ఉండే కళాకారులు చేనేత కార్మికులని అయిన నేడు వారు అంతా సంతోషంగా జీవితాలు గడపడం లేదని దీనికి కారణం పవర్ లూమ్ అని కాబట్టి వారిని, వారి నైపున్యాన్నిగౌరవించి వారికి ఛేదోడు గా ఉండాలని విద్యార్డులకు తెలియ పరిచారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ మాట్లాడుతూ చేనేత కూటుంబాలకు సరైనా ఆదరణ లేక గ్రామీణ ప్రాంతాల నుండి వలస పోయి బ్రతుకు తున్నారని మనవంతుగా చేనేత వస్త్రాలు దరించి కొంత ఆసరాగా నిలుద్దామని విద్యార్డులకు కోరారు.

కార్యక్రమంలో సాంస్కృతిక విభాగం కన్వీనర్ వీరభద్ర రావు, సభ్యులు, డా. శివ ప్రసాద్, శ్రీ లక్ష్మి కుమారి మేరీ రోజలీనా, పుష్పా అధ్యాపకులు కె సురేష్, డా. మదీనా, డా. బంగారాజు, , సతీశ్, రాజేశ్ అధ్యాపకేతర సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాక్షసా పాలన

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



రాష్ట్రంలో రాక్షసా పాలన నడుస్తుందని, వైఎస్ఆర్సీపీ నేతల పై జరిగిన దాడిని తీవ్రంగా కండస్తున్నాం అని, వైఎస్ఆర్సీపీ ఎస్సార్ జిల్లా బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల మరియాదాస్, వైసీపీ మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు ఆరోపించారు. కూనవరం మండలం ఎంపీపీ పాయం రంగమ్మ అధ్యక్షతన రెండు మండలాల వైస్సార్సీపీ కూనవరం, విఆర్ పురం నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆవుల మరియాదాస్, అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు లు మాట్లాడుతూ రాష్ట్రామ్ లో స్థానిక సంస్థల ఉప ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలో జడ్పీటీసీగా పోటీ చేసిన అభ్యర్థి కి ప్రచారానికి వెళ్లిన బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వేల్పుల రమేష్ ల పై టీడీపీ గూండాలు దాడీ చేయటం అమానుషమని, ఈ దాడిని మేము తీవ్రంగా కండి స్తున్నామని ఈ పరిణామం అప్రజాస్వామికమని వారన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కన బెట్టి ప్రజల మనసును మళ్లించటానికి ఇటువంటి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని, వారన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి ఈ రాష్ట్రాన్ని ఎలుతున్న చంద్రబాబుకి మంచి బుద్ధి ప్రసాదించాలని, రెడ్ బుక్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అనుసరించాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమం లో ఆర్ టి ఐ విభాగం అధ్యక్షులు, బీసీ సెల్ సీనియర్ నాయకులు బొడ్డు సత్యనారాయణ, ఏఎస్ఆర్ జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ, చినమ్మట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు, మండలం నాయకులు పిసా కమిటి అధ్యక్షులు కోటం జయరాజు, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు, యాదవ సంఘం మండల అధ్యక్షులు మోడెమ్ నరేష్, కూనవరం మండల కన్వీనర్ ఆలూరి కోటయ్య, ఎక్స్ జడ్పీటీసీ ఆరవ వెంకటరామారావు, ఇంటి పూర్ణయ్య, యూత్ నాయకులు బత్తుల వెంకటేష్, దికొండ గంగాధర్, సొంది పాపారావు, కూనవరం సర్పంచ్ ఎంపీటీసీ లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పామ్ ఆయిల్ తోటలు విరివిగా ఎయ్యండి అధిక లాభాన్ని పొందండి

## ఆయిల్ ఫామ్ టోటల్ విస్తరణ మహొత్సవం పాల్గొన్నఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా



ప్రజాభూమి శంఖవరం

శంఖవరం మండలం, నెల్లిపూడి వద్ద గల పామాయిల్ తోటలో ఉద్యాన శాఖ (హార్టికల్చర్) వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ఆయిల్ పామ్ తోటల విస్తరణ మహొత్సవం 2025" కార్యక్రమానికి ముఖ్య అతిధి గా గురువారం ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటల పెంపకం వలన కలిగే లాభాల గురించి రైతులకు వివరించి, రైతులందరూ ప్రభుత్వం అందించే సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని తద్వారా రైతులు అధిక లాభాలు పొందాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎన్డీయే కూటమి శ్రేణులు, అధికారులు, అధిక సంఖ్యలో పామాయిల్ రైతులు పాల్గొన్నారు.



# ఉద్యానవనం పార్కుని రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మండలం, ధర్మవరం గ్రామ పంచాయతీ లో నూతనంగా నిర్మించిన ఉద్యానవనం (పార్క్) ని ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన మార్పుని రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యప్రవతో పాటు ఎన్డీయే కూటమి శ్రేణులు గ్రామ పంచాయతీ సిబ్బంది, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వినూత్నంగా మొండి బకాయిలు వసూలు.

ప్రజాభూమి గండేపల్లి.




జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కాకినాడ, గండేపల్లి బ్రాంచ్ వారు వినూత్న రీతిలో మొండి బకాయిలను రికవరీ చేయడానికి ప్లక్కార్డులు పట్టుకుని ఇంటింటికి తిరగడం జరిగింది గండేపల్లి మండలం సహకార కేంద్ర బ్యాంకు మరియు ఉప్పలపాడు పిఎసిఎస్ నందు గల మొండి బకాయిల వాసుల కొరకు ఆర్టీపిఎం టీం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి నిరసన ప్లే కార్డులు పట్టుకుని రికవరీ చేసేందుకు వెళ్లడం జరిగిందని గండేపల్లి బ్రాంచ్ మేనేజర్ రాధాకృష్ణ తెలిపారు. మొండి బకాయిలు వసూలు అయితే బ్రాంచ్ ఎంతో అభివృద్ధి చెందుతుందని ఇంటింటికి తిరిగి వివరించడం జరిగింది. ఈ రికవరీ డ్రైవ్ లో ఏజీఎం డి.యేసునాథు నోడల్ ఆఫీసర్ వి రమణమూర్తి. బ్రాంచ్ మేనేజర్ రాధాకృష్ణ సూపర్వైజర్ బాలకృష్ణ, సంగం సీఈవోలు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# కోటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు కూడా అమలు చేస్తుంది

## ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మండలంలోని పోతులూరు, వాకపల్లి, యు.జె.పురం, వెంకటనగరం, చింతలూరు తదితర గ్రామాల ప్రజల చిరకాల కోరిక అయిన 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు గురువారం శాంతి ఆశ్రమం వద్ద విద్యుత్ శాఖ ( ఏపీ ఈపీడీసీఎల్) వారు ఏర్పాటు చేసిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఒకప్రక్క సంక్షేమ పథకాలు అమలుచేస్తూనే మరొకప్రక్క అభివృద్ధి కార్యక్రమాలను కూడా అమలుచేస్తుందని అన్నారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికైన ఈ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టడంతో ఆనందంతో ధన్యవాదాలు తెలియజేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎన్డీయే కూటమి శ్రేణులు, విద్యుత్ శాఖ అధికారులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

## అన్ని సౌకర్యాలతో ఏరియా ఆసుపత్రి అభివృద్ధి ఎమ్మెల్యే ఆనందరావు

ప్రజాభూమి అమలాపురం



అన్ని హంగులతో అమలాపురం ఏరియా ఆసుపత్రిని అభివృద్ధి చేయనున్నట్టు ఎమ్మెల్యే ఆయితాబత్తుల ఆనందరావు అన్నారు. గురువారం ఏరియా ఆసుపత్రిని సందర్శించి సిబ్బందితో సమావేశమై అక్కడ సమస్యలు అడిగితెలుసుకున్నారు. జిల్లాకే ప్రధాన కేంద్రము ఆయిన అమలాపురం పట్టణంలో ఉన్నా ఏరియాఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చేపడుతున్నట్టు వివరించారు. ఈకార్యక్రమంలో వైధ్యులు వలవల శివరావు దున్నాల దుర్గ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పధకాలను సద్వినియోగం చేసుకోవాలి : జె సి టి నిశాంతి

ప్రజాభూమి, అమలాపురం



చేనేత కార్మికులకు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పధకాలను సద్వినియోగ పరుచుకోవాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి అన్నారు. ప్రపంచ చేనేత దినోత్సవం సందర్భంగా బండార్లంకలోని బాసిన విశ్వనాధరావు కళ్యాణ మండపంలో నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ శైలం ట్రస్టీ మాజీ చైర్మన్ చింతా శంకరమూర్తి పిచ్చిక శ్యామ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా 27 మంది మహిళా చేనేత కార్మికలను ఘనంగా సన్మానించారు . వారికి నిత్యవసర వస్తువులు నగదు దుస్తులు బహుస్కరించారు. ఈకార్యక్రమంలో ఆర్ డిఒ కె మాధవి తహశిల్దార్ అశోక్ ప్రసాద్ మాడా మాధవి బల్ల వెంకటేశ్వరరావు సర్పంచ్ పెనుమాల సునీత యాళ్ల సుబ్బలక్ష్మి నక్కిన విజయ లక్ష్మి కొండా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రోగ నిరోధక శక్తి పెంపొందించేందుకు తల్లిపాలు శ్రేయస్కరం డి ఆర్ ఓ కె మాధవి

ప్రజాభూమి అమలాపురం



తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని మొదటి టీకా గా రాగ నిరోధక శక్తి పెంపొందుతుందని డిఆర్ఓ కే.మాధవి అన్నారు . ప్రపం చ తల్లిపాల వారోత్సవాల ను పురస్కరించుకొని ఆఖరి రోజైన గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నుండి నల్ల వంతెన వరకు నిర్వ హిం చిన తల్లిపాల వారో త్సవ ర్యాలీని ఆమే కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతంతో సమానమని అన్నారు పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించాలని సూచించారు తల్లిపాల ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు గుర్తించి తల్లిపాల సంస్కృతిని కొనసాగించేలా ప్రోత్సహించాలన్నారు తల్లిపాల ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ అర్థం చేసు కుని ఆ దిశగా ఈ వారోత్స వాలలో ప్రోత్సాహాన్ని అందించాలన్నారు. తల్లి పాల ద్వారాపిల్లలకు రాగ నిరోధక శక్తి పెంపొందుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డి ఎం అండ్ హెచ్ ఓ ,,సి హెచ్ వి భరత్ లక్ష్మి, ఐసిడిఎస్ పిడి శాంతి కుమారి అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్ బూరుగుపూడి సచివాలయాన్ని ఆకస్మిక సందర్శన

### వాట్సప్ గవర్నెన్స్ పై విస్తృత ప్రచారం కల్పించాలి.....

### రాజమహేంద్రవరం రెవిన్యూ డివిజన్ అధికారి ఆర్. కృష్ణ నాయక్

ప్రజాభూమి కోరుకొండ




కోరుకొండ మండలం బూరుగుపూడి సచివాలయాన్ని గురువారం ఆకస్మికంగా సందర్శించి, కార్యాలయ పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా మనమిత్ర వాట్సాప్ సేవలు (95523 00009) అమలుపై సిబ్బందిని ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అన్నదాత సుఖీభవ, క్రసీసీ ఆర్ సి సి కార్డులు, వాటర్ ట్యాక్స్ వంటి సేవలను వేగవంతంగా పూర్తి చేయాలని వి ఆర్ ఓ లపై ఆదేశాలు జారీచేశారు.ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాల అమలులో సచివాలయ సిబ్బంది బాధ్యతను అత్యంత కీలకంగా పేర్కొన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలపై లబ్ధిదారులకు తగిన సూచనలు అందించాలని, అర్హులైన వారు తప్పకుండా పథకాల లబ్ధి పొందేలా చూడాలని సూచించారు.వాట్సాప్ గవర్నెన్స్ పై విస్తృత ప్రచారం చేపట్టాలని, ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బంది కి దిశానిర్దేశం చేశారు. సచివాలయ సిబ్బంది పనితీరు, సేవల పర్యవేక్షణ, ప్రజలతో అనుసంధానం తదితర అంశాలపై పలు సూచనలు చేశారు.

## పోలింగ్ బూత్లో బిజెపి ఆర్ ఘర్ తిరంగా

ప్రజాభూమి,రామచంద్రపురం.



భారతీయ జనతా పార్టీ రామచంద్రపురం మండల అధ్యక్షులు దునే శ్రీనివాసు ఆధ్వర్యంలో రామచంద్రపురం మండలం, పట్టణంలో పలు పోలింగ్ బూత్ లలో హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు దునే శ్రీనివాసు,ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి ,జిల్లా కార్యవర్గ సభ్యులు కోటువాడ హరిబాబు, రాష్ట్ర స్వచ్ఛ భారత్ కార్యవర్గ సభ్యులు సలాది సతీష్ నాయుడు,సీనియర్ నాయకులు యంద్ర బుల్లబ్బులు, కులపాకులవెంకటరమణ ,తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో దునే శ్రీనివాసు మాట్లాడుతూభారతదేశానికి స్వాంతంత్రం వచ్చి 2022సంవత్సరానికి 75సంవత్సరాలైనసందర్భంగా అజాతీకా అమృతమహొత్సవం లోభాగంగా హార్ ఘర్ తిరంగా అభియాన్ అనే కార్యక్రమాన్ని మనం ప్రియతమ ప్రధాని నరేంద్రమోడీ రూపోందించి ఆగస్టు 9నుండి 15వరకూ తిరంగా ర్యాలీలు కాగడాల ప్రదర్శనలు చేస్తూ ఆగస్టు 15వతేదీన ప్రతి గృహం మీదప్రతి భారతీయుడు జాతీయ జండాను ఆవిష్కరించాలని ఈసందర్భంగా పిలుపునిచ్చారు ఆరోజు నుండి ప్రతిసంవత్సరం ఆగస్టు 9నుండి ఈకార్యక్రమాలు నిర్వహిస్తూజాతీయ జెండా గొప్పతనాన్ని దేశసమైక్యత దేశభక్తిని పెంపొందిస్తూ నేటికి మూడుసంవత్సరాలుగా కొనసాగుతున్న జాతీయ పండుగ మనదేశం కీర్తిని దిగంతాలకుచాటిచెప్పే జాతీయజండాను ఆగస్టు 15వతేదీ నా ప్రతి ఇంటి పై ఆవిష్కరణ చేయడానికి మనవంతుకృషిచేద్దాం కులమత వర్గం బేధాలు లేకుండా మనందరం ఈజాతీయపండుగను జరుపుకుందాం అని పిలుపునిచ్చారు.

## టిడ్కో సముదాయ నివాసగృహాలకు కనీస వసతులు కల్పించాలి

### - కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



అమలాపురం పురపాలక సంఘ పరిధిలో గృహాలబ్ధిదారులకు బోడస కుర్రు గ్రామంలో నిర్మించిన టిడ్కో సముదాయ గృహాల లో నివా సితులకు కనీస వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యక్రమంలో టిడ్కో మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించి త్రాగునీ రు, సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ మురికి నీరు పారే ఏర్పాట్లు, విద్యుత్ లో వోల్టేజ్ సమస్యలను పరిష్కారం, బరియల్ గ్రౌండ్ ఏర్పాటు, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు స్థానికంగా తీసుకు ని ఏర్పాట్లు సరిహద్దు గోడ నిర్మాణం ఇత్యాది అంశాలపై జిల్లా కలెక్టర్ అధ్య క్షతన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ టి పి మురుగునీరు పైపులైన్ ద్వారా మోటార్ల సహాయం తో బయట కు పంపేందుకు అంచనాలు రూపొందించాలని ఆదేశించారు. అదేవిధంగా త్రాగునీటి కొరకు పక్కనే ఉన్న పంట కాలువ నుండి పైప్లైన్ ద్వారా ఓ హెచ్ ఎస్ ఆర్ వరకు పంపించేస్తూ స్థాని కంగా మైక్రో ఫిల్టర్ ఏర్పాటు చేసి నీటి సరఫరాకై ప్రతి పాద నలు రూపొం దించాలన్నారు. కాలువలు మూసివేత సమ యంలో బోరుబావి నుండి నీరు సరఫరా చేయాలని ఆదేశించా రు. పురపాలక సంఘం పరిధిలోని ఎన్టీఆర్ భరోసా పింఛన్లు బోడస కుర్రు గ్రామానికి మ్యాపింగ్ చేస్తూ స్థానికంగా పింఛన్లు పొందే ఏర్పాటు చేయాల న్నారు. వీధి లైట్లకు మున్సి పల్ కమిషనర్ మరమ్మ త్తులు చేయాలన్నారు. సరిహద్దు గోడ నిర్మించి ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలన్నారు బరియల్ గ్రౌండ్ను ఏర్పాటుకు ఉపాధి అనుసంధానంతో ప్రతిపా దనలు రూపొందిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే మాధవి, మున్సిపల్ కమిషనర్ వి నిర్మల్ కుమార్, ఆర్డబ్ల్యూఎ స్ఎస్సి సి సి హెచ్ ఎన్ వి కృష్ణారెడ్డి, టిడ్కో ఎఇ మోహన్ రావు, మున్సిపల్ డి ఈ సత్యనారాయణ టి పి ఓ రాణి సంయుక్త ఏఈ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజల అభిప్రాయాలు కచ్చితంగా తెలుసుకోవాలి

### జి జి హెచ్ అన్న క్యాంటీన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి వద్దనున్న అన్న క్యాంటీన్ను జిల్లా కలెక్టర్ మరియు కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) పి. ప్రశాంతి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టోకెన్ కౌంటర్, డైనింగ్ ఏరియా, చేతులు శుభ్రం చేసుకునే ప్రదేశాలు వంటి అంశాలను సమీక్షించారు.ఆహారం స్వీకరిస్తున్న ప్రజలతో కలెక్టర్ మాట్లాడి భోజన నాణ్యత, పరిశుభ్రత, వసతుల లభ్యత, సమయ పాలన, టోకెన్ల అందుబాటు తదితర అంశాలపై సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ నిర్వహణ విషయంలో ప్రజల నుంచి అభిప్రాయాలు కూడా క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా సేకరించవచ్చని ఆమె తెలిపారు అన్న క్యాంటీన్ల నిర్వహణలో ఎటువంటి లోపాలు ఉండకూడదని, సమయ పాలన కచ్చితంగా పాటించాలని, ప్రజల నుంచి ఆహారం అందకపోయినట్లు ఫిర్యాదులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని అక్షయపాత్ర సంస్థ సిబ్బందికి సూచనలు చేశారు. క్యాంటీన్ల నిర్వహణపై నోడల్ అధికారులపై పూర్తి బాధ్యత వుందని పేర్కొంటూ, నిరంతర పర్యవేక్షణ చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు.అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఐ.వి.ఆర్.ఎస్ విధానంలో ప్రజల అభిప్రాయాలు సేకరిస్తోందని, గతంలో ప్రజలు తెలిపిన సూచనలను కూడా పరిగణనలోకి తీసుకుని, అన్న క్యాంటీన్ల సేవల నాణ్యతను మెరుగు పరచాలని తెలిపారు.

## ఆగస్టు 16న అద్దంపల్లిలో చేనేత సంఘాల రివ్యూ .మంత్రి సుభాష్ వెల్లడి.

ప్రజాభూమి,రామచంద్రపురం.



ఆదివారపు పేట గ్రామంలో గ్రామంలో 11వ జాతీయ చేనేత దినోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వాసంశెట్టి సుభాష్ కి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లివరీ చేనేత సంఘాల ఫెడరేషన్ అధ్యక్షులు సత్య ప్రకాష్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను సభాముఖంగా వివరించారు. సంఘాలకు ఆప్కో నుండి రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఇదివరలో విడుదలైన జీవోలను వెంటనే అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సుభాషికి సత్య ప్రకాష్ వివరించారు .దీంతో స్పందించిన మంత్రి సుభాష్ చేనేత సహకార సంఘాలకు ఇన్ని సమస్యలు ఉండడం చాలా బాధాకరమని వ్యాఖ్యానించారు.ఆగస్టు 16వ తారీఖున అద్దంపల్లి చేనేత సహకార సంఘంలో చేనేతల సమస్యలపై ప్రతయ రివ్యూ ద్వారా అధికారులుతో ఉంటుందని సభ సాక్షిగా మంత్రి ప్రకటించారు. సభలోనే చేనేతలపై రివ్యూని ప్రకటించిన మంత్రి సుభాష్ కి చేనేతలు ఈసందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. అద్దంపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుంటానని మంత్రి ప్రకటించడం పట్ల సైతం కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. దీంతో 16న రామచంద్రపురం నియోజకవర్గంలో గల ఆరు చేనేత సంఘాల ప్రతినిధులు, అధికారులుతో మంత్రి సుభాష్ రివ్యూ చేయనున్నట్లు సత్య ప్రకాష్ వివరించారు.సభ అనంతరం చేనేతలు మంత్రి సుభాష్ ను గజమాలతో సత్కరించేందుకు ఉపక్రమించగా అప్పటికే చేనేత కార్మికుల వెతలు విన్న మంత్రి సుభాష్ సున్నితంగా తిరస్కరించారు. చేనేతల సమస్యలను తీర్చిన తర్వాతే సత్కారానికి అంగీకరిస్తానని ఆయన సభాముఖంగా తెలియజేయడాన్ని మంత్రి ఉదాసీనతకు అద్దం పడుతోంది.

## డి వార్మింగ్ డే గోడ పత్రిక ఆవిష్కరణ.

ప్రజాభూమి,రామచంద్రపురం.



నేషనల్ డి వార్మింగ్ డే సందర్భంగా మండలము లోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులతో, అంగన్వాడి టీచర్లతో, వైద్య సిబ్బందితో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ మేరకు గురువారం రామచంద్రపురం పట్టణంలో మున్సిపల్ హైస్కూల్ రత్నంపేట నందు జరిగిన ఈ కార్యక్రమంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ద్రాక్షారామ పీహెచ్సీ డాక్టర్ ఎం రత్న సుధ మాట్లాడుతూ నేషనల్ డి వార్మింగ్ డే కార్యక్రమం ఆగస్టు 12 వ తారీఖున మంగళవారం అన్ని అంగన్వాడిల, పాఠశాలల్లోనూ, కళాశాలలోనూ 1-19 సంవత్సరంల వయసుగల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు భోజనం అనంతరం నమిలించి, మ్రింగించాలని తెలిపారు. వెల్ల పీహెచ్సీ డాక్టర్ వి స్వాతి భవాని మాట్లాడుతూ ఈ మాత్రలు వేసుకొనుట వలన పిల్లల్లో నులిపురుగులను నిర్మూలించవచ్చని అందువలన పిల్లల్లో రక్తహీనతను నివారించవచ్చు అని తెలిపారు. అర్బన్ యుపీహెచ్సీ డాక్టర్ డి.హేమ సుధీర్ మాట్లాడుతూ పిల్లల యొక్క చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని పరిశుభ్రమైన నీటిని ఆహారాన్ని తీసుకోవాలని ,బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన చేయరాదని తెలిపారు. యు పీహెచ్సీ డాక్టర్ డివిఎస్ వీరభద్రారెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 12వ తారీఖున మాత్రలు పొందలేని పిల్లలు ఆగస్టు 20వ తారీఖున మాప్అప్ రోజుగా పిల్లలకు మ్రింగించాలని తెలిపారు తెలిపారు. జి కమల్ శేష్ డివిజనల్ సూపర్వైజర్ మాట్లాడుతూ రామచంద్రపురం మండల పరిధిలో 91 అంగన్వాడీ సెంటర్లలో ,102 పాఠశాలల్లో ,12 టెక్నికల్ మరియు నాన్ టెక్నికల్ కళాశాలలో మొత్తము 23,164 పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు . మ్రింగిస్తారురని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ లు టీ వీర రాఘవ రెడ్డి , రామచంద్రపురం అర్బన్, రూరల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు మరియువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాజులూరులో చేనేత వస్త్రాలు కొనుగోలు చేసిన బిజెపి

ప్రజాభూమి,కాజులూరు.



భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల శాఖ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపు మేరకు చేనేత వస్త్రాలు కొనుగోలు చేసి, చేనేత కార్మికులకు శుభాకాంక్షలు తెలిపింది . ఈమేరకు గురువారం జరిగిన కార్యక్రమంలో బిజెపి కాజులూరు మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ మాట్లాడుతూ బీసీ ప్రధానమంత్రిగా ఉన్న మనదేశంలో బీసీలకు ఎలాంటి సంక్షేమం కావాలన్నా కొదవులేదని అలాగే చేనేత కార్మికులకు కూడా మోడీ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు .ఈ సందర్భంగా చేనేత కార్మికులు బిజెపి మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీని సత్కరించారు. కార్యక్రమంలో ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు జక్కా శ్రీనివాస రావు కాజులూరు మండల ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి రామకృష్ణ నిమ్మన రాజేష్ ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్ కార్యదర్శి బండారు సత్యనారాయణ ఎస్సీమోర్చా మండల అధ్యక్షులు పినిపే సతీష్ చంద్ర చేనేత కార్మికులులొల్ల వెంకటరమణ, మొండి వెంకట నాగరాజు, కొండేటి శ్రీను, తాడిచెర్ల అచ్చరావు, గుండారపు శ్రీను, కులపాకుల సుబ్రహ్మణ్యం. తదితరులు పాల్గొన్నారు

## ఎంపి నిధులతో అభివృద్ధి పనులు శంకుస్థాపన చేసిన సర్పంచ్ సతీష్ రావు.

ప్రజాభూమి,రామచంద్రపురం.



రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో గౌరవ రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ ఎంపీ నిధులనుండి మంజూరైన పదిహేను లక్షల విలువగల డ్రైనేజీ పనులకు గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు శంకుస్థాపన చేసారు.నిర్వీర్యమైన డ్రైనేజీలను బోస్ దృష్టిలో పెట్టగా వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామస్థులు బోస్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పితాని సత్యనారాయణ, నీల కాళీ భగవాన్, చెల్లుబోయిన కృష్ణ, అనుసూరి సత్తిబాబు, శ్రీను గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంస్కృతిని సాంకేతికతతో పరిరక్షించుకుందాం

### అంతర్జాతీయ గిరిజన దినోత్సవంలో వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




మౌఖిక రూపంలో ఉండే అపారమైన గిరిజన సాహిత్య సంస్కృతి సంపదను సాంకేతిక పరిజ్ఞానంతో పరిరక్షించి భావితరాలకు అందించాలని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగ సహకారంతో ఎస్సీ ఎస్టీ సెల్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ట్రైబల్ డే 2025 ను నిర్వహించారు. యూనివర్సిటీ సెమినార్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ, విశిష్టాతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి, కన్వీనర్ గా సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. గిరిజన సంస్కృతిని ప్రతిబింబిస్తూ కూచిపూడి డిప్లొమా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థులతో కలిసి యూనివర్సిటీ అధికారులు నృత్య ప్రదర్శన చేస్తారు.

# హెచ్ ఐ వి స్థితి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి

## ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య

ప్రజాభూమి, పులివెందుల



హెచ్ ఐ వి స్థితి ప్రతి ఒక్కరు తప్పకుండ తెలుసుకో వాలి అని ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో గురువారం రెడ్ రిబ్బన్ క్లబ్,ఎన్ ఎస్ ఎస్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య అవగాహనా సదస్సు కార్యక్రమం లో ఐసీటీసీ కౌన్సిలర్ మాట్లాడుతూ హెచ్ ఐ వి, ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, యువత ఎక్కడ ఎలాంటి చిన్న, పెద్ద సమావేశం అనే తేడా లేకుండా హెచ్ ఐ వి గురించి చర్చించుకోవాలని హెచ్ఐవి తో పాటు సుఖ వ్యాధులు, క్షయ వ్యాధు ల గురించి వివరిస్తూ ఆ వ్యాధుల లక్షణాలు, సోకే మార్గాలు, సోకని మార్గాలను అలాగే తీసుకోవ లసిన జాగ్రత్తలు, వివరించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ బాలనారాయణ మాట్లాడుతూ హెచ్ఐవి సోకక ముందే హెచ్ఐవి పైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కాబోయే తల్లులు మీరంతా ఆరోగ్యంగా ఉండాలం టే జంక్ ఫుడ్, ఫాస్ట్ అలవాటు మానుకుని, నిత్యం పోషకాలతో కూడిన పౌష్టికాహారం తీసుకొంటూ ప్రతిఒక్కరు ఆరోగ్యం గా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ కో. ఆర్డినేటర్ శ్రీనివాసులు,రెడ్ రిబ్బన్ క్లబ్ కో.ఆర్డినేటర్ శ్రీనిత తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా నుండి 100 కుటుంబాలు టిడిపిలోకి చేరిక

## కండువాలు కప్పి ఆహ్వానించిన బీటెక్ రవి

ప్రజాభూమి పులివెందుల



పులివెందుల మండలం పరిధిలోని ఈ కొత్తపల్లి గ్రామంలోని బీసీ కాలనీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు టిడిపి నేత పుష్పగిరి ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో 100 కుటుంబాలు టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బీటెక్ రవి కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను చూసి పార్టీలో చేరడం జరిగిందన్నారు. కుటుంబ ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు మాకు ఎంతగానో నచ్చాయన్నారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలోకి భారీగా వలసలు రావడం జరుగుతుందన్నారు. తెలుగుదేశంపార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. టీడీపీ శ్రేణులంతా ఐకమత్యంతో జడ్పీటీసీ ఉప ఎన్నికలో పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# తెలుగు భాషకు శ్రీకృష్ణదేవరాయలు చేసిన సేవ మహోన్నతం

ప్రజాభూమి, పులివెందుల




తెలుగు భాషకు శ్రీకృష్ణదేవరాయలు చేసిన సేవ మహోన్నతమైనదని ,కవులు కళాకారులకు ఆశ్రయం కల్పించి తెలుగు సాహిత్యానికి ప్రాణం పోసిన మహనీయుడు శ్రీకృష్ణదేవరాయలు అని శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్నరంగనాయకులు, ఆంజనేయులు, సుబ్బరాయుడు, నారాయణ స్వామి, ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణ భారత దేశంలో అనేక ఆలయాలు నిర్మింప చేసి మన సంస్కృతి సంప్ర దాయాలను వన్నెతెచ్చారన్నారు. అనేక చెరువులు తవ్వించి రైతన్నల కష్టాలను తీర్చిన గొప్ప చక్రవర్తి అని వారు కొనియాడారు.ఈ సందర్భంగా పులివెం దుల పట్టణంలో గురువారంశ్రీకృష్ణదేవరాయ516వ పట్టాభిషేక మహోత్సవం ను ఘనంగా నిర్వహించా రు.ఈ సందర్భంగా పలువురు తెలుగు భాషాభిమా నులు, బలిజ సంఘం నేతలు, స్థానిక పూలంగళ్ల సర్కిల్ వద్ద ఉన్న శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమాల్లో పులివెందుల కు చెందిన బలిజ సంఘం నేతలు బత్తల నాగశేకర, నారాయణస్వామి, సుబ్బరాయుడు, గూడూరు జగన్ ,ఓం ప్రకాష్ , అంబక పల్లె బాబు, అనిమల రామ్మోహన్, శ్రీరాములు, మునయ్య, చాగలేటి శీను, ప్రభాకర్, చలపతి, నారాయణస్వామి, సర్వేశ్వరులు, ప్రతాప్, సీనియర్ జర్నలిస్ట్ అల్లం రంగనాయ కులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

**అంధుల ఆశ్రమంలో అన్నసంతర్పణ:** శ్రీకృష్ణదేవరాయ 516వ పట్టాభిషేకం మహోత్సవా న్ని పురస్కరించుకొని స్థానిక గీతా మందిరం వద్ద ఉన్న శ్రీ వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమం లో అన్న సంతర్పణ నిర్వహించారు.

# ఆంధ్ర జూనియర్ బాలుర శిక్షణా శిబిరం

ప్రజాభూమి, పులివెందుల




పులివెందుల పట్టణంలోని వైయస్సార్ ఇంటిగ్రేడ్ స్పోర్ట్స్ అకాడమీలో నాలుగు రోజులపాటు ఆంధ్ర జూనియర్ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు కడప హాకీ జనరల్ సెక్రెటరీ శేఖర్ తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో రాష్ట్ర నలుమూలల నుంచి ప్రతిభగల క్రీడాకారులు శిక్షణ శిబిరంలో పాల్గొంటారన్నారు. శిక్షణ అనంతరం జలంధర్ లో నిర్వహించే 15వ బాలుర హాకీ ఆంధ్రా ఛాంపియన్ షిప్ లో ఆంధ్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని ఆయన తెలిపా రు. శిక్షణా శిబిరం నిర్వహించేందుకు అవకాశం కల్పించిన స్పోర్ట్స్ అథారిటీ ఆంధ్ర ప్రదేశ్, హాకీ ఆంధ్రప్రదేశ్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# 9వ తేదీన శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి కల్యాణోత్సవం

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లెలోని పవిత్ర పాపాఘ్ని నది ఒడ్డున వెలసిన శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం ఎద్దుల కొండపై తంగేడుపల్లెకు చెందిన దేవిరెడ్డి కొండారెడ్డి సతీమణి ఉషా దంపతుల సహకారంతో శ్రావణమాసం 3వ శనివారం అనగా 9వ తేదిన ఆలయ ప్రధాన అర్చకులు హరిప్రవీణ్ నేతృత్వంలో శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ హనుమంతరావు, ఆలయ మాజీ పాలకమండలి సభ్యుడు పీవీ.రమణ లు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పులివెందుల మండల జెడ్పీటీసీ ఎన్నికల ప్రచారంలో జోరుగా వైసిపి కేడర్

ప్రజా భూమి తొండూరు



నల్లపురెడ్డి పల్లె గ్రామంలో ఎన్నికల ప్రచారం...వైసిపి జెడ్పీటీసీ అభ్యర్థి తుమ్మల హేమంత్ రెడ్డి కి ఫ్యాన్ గుర్తుకు వేసి వేయించి ఘనంగా గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి , ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ం,ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి,వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి , వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి,కడప జిల్లా వైస్ ప్రెసిడెంట్ డి వి శశికాంత్ రెడ్డి భారీగా వైసిపి కార్యకర్తలు పాల్గొననున్నారు.

# వ్యక్తిగత కారణాలతోనే సురేష్ రెడ్డి పై దాడి జగన్ మెప్పు కోసమే రెచ్చగొట్టే వ్యాఖ్యలు

## పోలీసులు, ప్రభుత్వం పై నెపం నెట్టి ఎన్నికల బరి నుంచి తప్పించుకునే యోచన

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



వైయస్ జగన్మోహన్ రెడ్డి మెప్పు కోసమే వైకాపా నాయకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని, వ్యక్తిగత కారణాలతోనే వైకాపా నాయకుడు సురేష్ రెడ్డి పై దాడి జరిగిందని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోలీసులు ప్రభుత్వం పై నెపం నెట్టి వైకాపా నాయకులు ఎన్నికల బరి నుండి తప్పించు కునే యత్నం చేస్తున్నారన్నారు. నల్లగొండ వారి పల్లెలో ప్రచారం చేసుకునేందుకు పోలీసులు తెలుగుదేశం పార్టీ నాయకులకు అనుమతులు ఇచ్చారని, వైకాపా నాయకులు అనుమతులు లేకుండా రావడమే కాకుండా వైయస్ జగన్మోహన్ రెడ్డి మెప్పుకోసం తెలుగుదేశం నాయకులపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం జరిగిందన్నారు. ఈ ఘటనలో ఒకరికొకరు తోసుకోవడం వల్ల క్రిందపడి గాయాలయ్యాయన్నారు. అలాగే ఏదైనా ప్రమాదం సంఘటనలు జరిగినప్పుడు గాయపడిన వ్యక్తుల ను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలిస్తారని కానీ వైకాపా నాయకులు వారికి సంబంధించిన ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చేతులు కాళ్లు విరిగిన అని చెప్పి కట్లు కట్టించి బయట ప్రపంచానికి మాత్రం తెలుగుదేశం పార్టీ నాయకులు దాడులు చేపట్టారని అనడం సిగ్గుచేటు అన్నారు.అలాగే సైదాపురం గ్రామానికి చెందిన స్వతంత్ర అభ్యర్థి సురేష్ రెడ్డి అనే వ్యక్తిపై వ్యక్తిగత కక్షలతోనే దాడులు జరిపా రని ఆయనకు భూ తగాదాలు ఇలా సమస్యలు ఉన్నందువల్ల ఎవరో దాడి చేయడం జరిగిందన్నా రు. సురేష్ రెడ్డి తెలుగుదేశం పార్టీ వైకాపా పార్టీలకు ప్రధానమైన ప్రత్యర్థి అని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు జెడ్పిటిసి బరిలోకి దిగాడ న్నారు. అలాంటి వ్యక్తిపై ఎవరో దాడి చేస్తే ఆ దాడిని తెలుగుదేశం పార్టీ నాయకులు చేశారు అని నెపం మోపడం ఎంతవరకు కరెక్టో ప్రజలు తెలుసు కోవాలన్నారు. ఈ ఘర్షణలు అన్ని రాచమల్లు ప్రసాద్రెడ్డి స్క్రిప్ట్ రాసినట్లుగానే జరుగుతున్నా య ని, సతీష్ రెడ్డి ప్రసాద్ రెడ్డి లో జగన్ మెప్పు కోసమే పోలీసులు ప్రభుత్వం పై నెపం మోపి ఎన్నికల బరి నుంచి తప్పుకోవాలని చూస్తున్నారన్నారు. వందల మంది వైకాపా నాయకులు ప్రచారం పేరుతో గ్రామాలలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఎలక్షన్లు జరగబోయే ఆరు పంచాయతీలలో నాయకులను, ప్రజలను తెలుగు దేశం పార్టీ నాయకులు బెదిరించారో చెప్పాలన్నా రు. బయట వ్యక్తులు ప్రచారానికి వచ్చి బెదిరించి తెలుగుదేశం నాయకులపై నెపం మోపుతున్నార న్నారు. వైకాపా నాయకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ముందుకు పోతున్నామని, ప్రజలు కూడా ఇలాంటి భయం పెట్టుకోకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. స్వేచ్ఛాయు త వాతావరణంలో ఎన్నికలు జరిపేందుకు తెలుగు దేశం పార్టీ కూడా సహకరిస్తుందని పోలీసులు కూడా తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని ఆయన కోరారు ఈనెల జరగబోయే జడ్పిటిసి ఉప ఎన్నికలలో ప్రజలు తెలుగుదేశం పార్టీకి ఆదరిస్తారని,అత్యధిక మెజార్టీతో లతారెడ్డి ని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో రాఘవరెడ్డి , మైసూరా రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి తదితర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాన్ గుర్తుకు ఓట్టేద్దాం - హేమంత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం

## దుష్ట శక్తులు పులివెందులను చీల్చలేరు..మన ఐక్యతను దెబ్బతీయలేరు.

## ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, కేతిరెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ఫ్యాను గుర్తుకు ఓటేద్దాం, మరో మారు వైకాపా గెలుపు తలుపు తడదాం, దుష్టశక్తులు పులివెందులను చీల్చలేరు, మన వైకాపా పార్టీకి ఉన్న ఐక్యత ను దెబ్బతీయలేరు, తుమ్మలూరు హేమంత్ రెడ్డిని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండ భారీ మెజార్టీతో గెలిపిద్దామని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి,రాచమల్లు ప్రసాద్రెడ్డి, కేతిరెడ్డి, రామ సుబ్బారెడ్డి, లు అన్నారు. గురువారం మండలం పరిధిలోని నల్లపురెడ్డి పల్లె గ్రామంలో వారు తుమ్మలూరు హేమంత్ రెడ్డి తో కలిసి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హేమంత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆగస్టు 12 మంగళవారం నాడు నిర్వహించే పోలింగ్ లో విరివిగా పాల్గొని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి, వేయించి అత్యధిక మెజార్టీతో తుమ్మల హేమంత్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కొన్ని దుష్టశక్తులు చాప కింద నీరుల పావులు కదుపుతున్నాయన్నా రు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అబద్ధపు హామీలు చెప్పి గద్దెనెక్కిందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. వైఎస్ కుటుంబంపై మండల ప్రజలు ఉన్న అనుబంధాన్ని, ప్రేమను మరో మరో చాట్ చెప్పాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. అధికారాన్ని ఉపయోగించి కూటమి నాయకులు గెలిచేయంగా ప్రయత్నిస్తున్నారన్నారు. వారి గెలుపును తిప్పి కొట్టి తుమ్మలూరు హేమంత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, కానుక ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అంతకుముందుగా గ్రామ ప్రజలు మహిళలు వారిని దృశ్యాలతో, పులహారాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులు ఇస్తూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల మద్దతు సాధించిన ప్రభుత్వం - ఉప ఎన్నికల్లో ముద్దు కృష్ణారెడ్డి విజయం ఖాయం

## మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య

ప్రజాభూమి ఒంటిమిట్ట:



రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలకంగా మారాయి. ఈ పథకాలు అమలులో రాష్ట్ర ప్రభుత్వం చక్కటి పనితనాన్ని ప్రదర్శిస్తుండగా, ఈనెల 12న జరగనున్న జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి అద్దలూరి ముద్దు కృష్ణారెడ్డి విజయం ఖాయమని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. గురువారం నాడు ఒంటిమిట్ట గ్రామంలో ఇంటింటికీ తిరిగి ముద్దు కృష్ణారెడ్డికి మద్దతుగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకటనర్సయ్య మాట్లాడుతూ, "గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఒంటిమిట్ట మండలానికి గానీ, రాజంపేట నియోజకవర్గానికి గానీ అభివృద్ధి కలగలేదని స్పష్టం చేశారు. వైసీపీ అభ్యర్థి రెండు సార్లు జడ్పీటీసీగా గెలిచి, ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న అభ్యర్థి గతంలో జడ్పీ చైర్మన్ అయినప్పటికీ ఒంటిమిట్ట చెరువు అభివృద్ధిలో పూర్తిగా విఫలమయ్యారని" విమర్శించారు.ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గానికి చెందిన 6 మండలాల టిడిపి నాయకులు, స్థానిక నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు మండలంలోని కొత్త మాధవరం, రాచపల్లి, నడింపల్లి, చర్లపల్లి, తప్పట వారి పల్లి, దర్జిపల్లి, సీతాపురం, గ్రామాలలో జోరుగా పర్యటించారు జడ్పిటిసి ఉప ఎన్నికలలో ముద్దు కృష్ణారెడ్డిని గెలిపించమని ప్రతి ఓటర్లు ఇంటింటికి తిరిగి అభ్యర్థించారు ఒంటిమిట్టలో పాల్గొన్న ముఖ్య నేతలు ముఖ్యంగా టిడిపి నాయకులు సుబ్బ నరసయ్య నాయుడు, శ్రీవాణి, శివ, మహిళా అధ్యక్షురాలు ఓబినేని సుబ్బమ్మ, ఎంపీపీ ప్రతినిధి నల్లగొండ సుబ్బారెడ్డి, పామూరి సుబ్రహ్మణ్యం, మామిళ్ల ఈశ్వరయ్య, బాలమున్నయ్య లాంటి ప్రముఖులు పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు.ప్రజల మధ్య రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్పథకాలు అయినటువంటి కార్యక్రమాలు జనంలో విశ్వాసం నూరిపోస్తున్నాయి. ఈ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న పట్టుదల ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతోంది. ఈ నేపథ్యంలో టిడిపి అభ్యర్థి అద్దలూరి ముద్దు కృష్ణారెడ్డి గెలుపే తథ్యం టిడిపి సీనియర్ నాయకులు మాది స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య ధీమా వ్యక్తం చేశారు.

# యువత రాజకీయాల్లోకి రావాలన్నదే ఎన్డీఏ కూటమి లక్ష్యం - ముద్దు కృష్ణారెడ్డికి ప్రజల్లో విశేష మద్దతు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



రాష్ట్ర అభివృద్ధికి గట్టిబలం యువతేనని, యువత రాజకీయాల్లోకి రాగానే రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు తీయగలదని ఎన్డీఏ కూటమి స్పష్టంగా విశ్వసిస్తోంది. ఇది ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, యువ నాయకుడు నారా లోకేష్ తీసుకుంటున్న లక్ష్యమని తెలుగుదేశం పార్టీ ఒంటిమిట్ట మండల యువ నాయకుడు పొట్టేటి రాజా పేర్కొన్నారు.గురువారం నాడు నర్వ కాటిపల్లి, రైల్వే స్టేషన్ కాలనీ లలో జరిగిన ప్రచారంలో, జడ్పిటిసి ఉప ఎన్నికల్లో టిడిపి తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి అద్దలూరి ముద్దు కృష్ణారెడ్డికి ఓటు వేయాలని యువతను, స్థానిక ప్రజలను కోరుతూ ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ యువతే దేశ భవిత.రాజకీయాల్లో యువత భాగస్వామ్యం పెరిగితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. ముద్దు కృష్ణారెడ్డి లాంటి యువ నాయకులను ఎన్నికలో గెలిపించటం ద్వారా మన భవిష్యత్తు బలోపేతం అవుతుంది, అని పేర్కొన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ముఖ్యంగా:సర్పంచ్ ఎమ్మెస్ వెంకటరెడ్డి,మహిళా అధ్యక్షురాలు ఓబినేని సుబ్బమ్మ, శ్రీవాణి, మల్లేష్ యాదవ్, పిచ్చయ్య యాదవ్,రాజా యాదవ్, నాగరాజు, వినయ్ కుమార్ రెడ్డి,రాజా, రవి,టిడిపి సీనియర్ నాయకుడు గఫూర్ రెహమాన్,టీ. వెంకటేశ్వర్ రెడ్డి వంటి నాయకులు ప్రచారంలో పాల్గొని, ఎన్డీఏ కూటమికి మద్దతుగా ప్రచారం నిర్వహించారుప్రజల్లో తెలుగుదేశం పార్టీకి గల మద్దతు బలంగా ఉందని, అభివృద్ధి పథంలో కొనసాగేందుకు అవసరమైన నాయకత్వం ముద్దు కృష్ణారెడ్డిలో ఉందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# శ్రీ సత్యసాయి జిల్లా బాస్కెట్బాల్ బాలబాలికల జట్ల ఎంపిక

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరంపట్టణంలోని స్థానిక బాస్కెట్ బాల్ క్రీడా మైదానంలో గురువారం రోజున జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి. ఉదయభాస్కర్ ఉమ్మడి జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ శెట్టిపి జయ చంద్రారెడ్డి, ధర్మాంబ బాస్కెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ వాయల్పాడు హిదయతుల్లా ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి జిల్లా బాస్కెట్ బాల్ బాలికల,బాలుర జట్లను ఎంపిక చేయడం జరిగింది.రాష్ట్ర క్రీడా ప్రాధికారక సంస్థ (శాప్) మేజర్ "ధ్యాన్ చంద్" జయంతిని పురస్కరించుకొని జిల్లాస్థాయి పోటీల్లో భాగంగా ఈ జట్లను జరిగిన పోటీల ఆధారంగా ఎంపిక చేశారు.ఈ ఎంపికైన జట్లు త్వరలో జోనల్ స్థాయిలో తిరుపతి నగరం నందు జరిగే బాస్కెట్ బాల్ పోటీల్లో పాల్గొంటారు. ఎంపికైన క్రీడాకారులను జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి. ఉదయభాస్కర్, బాస్కెట్బాల్ అసోసియేషన్ ప్రతినిధులు శెట్టిపి జయచంద్రారెడ్డి, వాయల్పాడు హిదయతుల్లా, శాప్ కోచ్ హసన్, సీనియర్ క్రీడాకారులు ప్రకాష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా బాలికల జట్టులోకిరణ్మయి, నిఖ్య,అలేఖ్య, అంజన, యశస్విని,శరణ్య, ప్రియదీప్తి,మనిత, ఇంద్రజ,కేతన, మౌనిక,వైష్ణవి. కాగా,బాలుర జట్టులోవిజయ్ తరుణ్, మంజునాథ్,కార్తీక్ నాయక్,అశోక్, లక్ష్మీనారాయణ, సాయికుమార్, యేసు,నాగేంద్ర, చైతన్య సాయి, సంతోష్,అబ్దుల్, రోనంక్,ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. అనంతరం వీరందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### నెల్లూరు జిల్లా. పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక ముంగిట ఓటమి భయంతో బరితెగించి నల్లగొండువారిపల్లెలో బీసీ నేత,ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వైయస్ఆర్సీపీ నేత వేల్పుల రాముతో పాటు పలువురు పార్టీ నాయకుల మీద టీడీపీ వారు చేసిన.దాడి.ని.తీవ్రంగా.ఖండిస్తున్నామని జంకె వెంకటరెడ్డి బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు..జడ్పీటీసీ ఉప ఎన్నీకల్లో ఓడిపోతారనే భయంతో మా నాయకుల మీద దాడి చేస్తున్నారని, కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీ చేస్తోందని.ఆయనధ్వజమెత్తారు.ప్రజలకు ఏమి చేయాలి, రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే ఆలోచన పక్కన పెట్టి రెడ్ బుక్ పాలన నడిపిస్తున్నారు కూటమి ప్రభుత్వంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బీసీ వర్గానికి చెందిన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడికి దిగడం దారుణమని, ఒక శాసనమండలి సభ్యుడికి పోలీసులు కనీస భద్రత కల్పించలేరా? అని ఆయన ప్రశ్నించారు.వాహనాలు ధ్వంసం చేసి,పెట్రోల్.పోసినిప్పంటిస్తామంటూ అరాచకం సృష్టించారంటూ ఆయన.మండిపడ్డారు.పులివెందుల లో శాంతి భద్రతలను కాపాడేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ తక్షణం చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని స్థానిక సెంటినరి బాప్టిస్ట్ ఎస్. ఐ. బి. ఐక్య బాప్టిస్ట్ చర్చిలో 2025 జూలై నెలలో చర్చికి సంబంధించి ఎటువంటి ఎన్నికలు జరగలేదని గతంలో ఉన్న పూర్వ కార్యవర్గ సభ్యుల సారథ్యంలోనే చర్చికి సంబంధించిన అన్ని ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు జులై నెల వరకు కొనసాగుతున్నాయని చర్చి సభ్యులకు, ప్రజలకు స్పష్టముగా తెలియచేస్తున్నామని మార్కాపురం బాప్టిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జే.దేవదానం పత్రికాముఖంగా తెలియజేశారు. ఈ ఆగస్టు నెలలో చర్చిలో ఎన్నికలు జరిగాయని నూతన కమిటీలో చర్చి ప్రెసిడెంట్ గా కటికల చార్లెస్, సెక్రెటరీ గా విడుదల ప్రసంగి, ట్రెజరర్ గా కటికల కిరణ్ కుమార్ ని ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా చర్చి నూతన కమిటీకి ఆయన అభినందనలు హార్దిక శుభాకాంక్షలు తెలియచేశారు.

## రాష్ట్ర మైనారిటీ విభాగ అధికార ప్రతినిధిగా సయ్యద్ గౌస్ మొహిద్దీన్ నియామకం

ప్రజాభూమి మార్కాపురం



వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం పట్టణానికి చెందిన సయ్యద్ గౌస్ మొహిద్దీన్ ను ఆ పార్టీ రాష్ట్ర మైనారిటీ విభాగ అధికార ప్రతి నిధిగా నియమిస్తున్నట్లు కేంద్ర కార్యా లయం ఒక ప్రకటనలో తెలి పింది. ఈ సందర్భంగా గౌస్ మొహిద్దీన్ మాట్లాడుతూ.. మార్కాపురం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ అభివృద్ధికి కృషి చేస్తానని, తనకు పదవి వచ్చేందుకు కృషిచేసిన వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డికి జడ్పీ చైర్ పర్సన్ వెంకాయమ్మకుమార్కాపురం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు కు నెల్లూరు జిల్లా వైయస్సార్ పార్టీ పరిశీలకుడు మాజీ ఎమ్మెల్యే జింకే వెంకటరెడ్డి కికృతజ్ఞతలు తెలియజేశారు


## ముర్రుపాలతో మెరుగైన రోగ నిరోధక శక్తి సిడిపిఓ పద్మావతి

ప్రజాభూమి,మార్కాపురం



మార్కాపురం మండల పరిధిలోని గోగుల దిన్నె గ్రామం లో గల అంగన్వాడీ సెంటర్ నందు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు గురువారం న అట్టహాసం గా జరిగాయి..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి హాజరయ్యారు..ఈ సందర్భంగా సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు మాసంలో ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు వారం రోజులపాటు జరుగుతాయని తెలిపారు..గర్భిణిగా ఉన్న సమయం నుండి మంచి పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు.. తద్వారా తల్లి బిడ్డ క్షేమంగా ఉంటుందని పేర్కొన్నారు.. పుట్టిన వెంటనే తల్లిపాలు కచ్చితంగా పట్టించాలన్నారు.. మొదటి టీకా వలన కొలెస్ట్రామ్ ఉంటుందని తెలిపారు..సెక్టార్ సూపర్వైజర్ ఎస్.కె నీలోఫర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంగన్వాడీ సెంటర్లలో ఇచ్చే పోషకవిలువ లతో ఆహారాన్ని తీసుకోవాలని. సూచించారు..అనంతరం అంగన్వాడి సెంటర్ కు వచ్చిన చిన్నపిల్లలను పరీక్షించి బరువులు తూకం వేశారు..ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మావతి, సెక్టార్ సూపర్వైజర్ నిలోఫర్,అంగన్వాడి కార్యకర్తలు మల్లీశ్వరి,పార్వతి, లలితమ్మ,మహిళా పోలీస్, భాగ్యలక్ష్మి,ఏ ఎన్ ఎం విజయ, ఆశ వర్కర్ కొండమ్మ,తల్లులు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ కూల్చివేత దారులపై చర్యలు తీసుకోండి:తపసి మురళి రెడ్డి..!





ప్రజా భూమి,చంద్రగిరి:

చంద్రగిరి మండలం తొండవాడ ముఖద్వారం వద్ద ప్రయాణీకుల సౌకర్యార్థం నిర్మించిన బస్ షెల్టర్ ను కూలగొట్టిన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్థుడు జనసేన పార్టీ సీనియర్ నాయకుడు తపసి మురళి రెడ్డి గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామస్తులు, ఆ రహదారిలో ప్రయాణికులు కోసం గతంలో నిర్మించిన బస్సు షెల్టర్ శిథిలావస్థకు చేరుకోవటంతో దాని పక్కనే ప్రభుత్వ భూమితో పాటు మరికొంత తన పట్టా భూమిలో దాత ఇందు మౌలి రెడ్డి బస్సు షెల్టర్ నిర్మించడం జరిగింది. బుధవారం రాత్రి సదరు బస్ షెల్టర్ కు దక్షిణం వైపు గల భూమిలో వెంచర్లు వేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు తమ ఆర్థిక స్వలాభం కోసం హిటాచి తో బస్సు షెల్టర్ కూల్చివేయటమే కాకుండా వాల్టా చట్టాన్ని అతిక్రమించి సుమారు 200 సంవత్సరాల వయసు గల ప్రయాణికులకు నీడనిస్తున్న మర్రిచెట్టు కొమ్మలను పూర్తిగా తొలగించి చెట్టును పేర్లతో సహా పెగలించే ప్రయత్నం చేస్తుండగా గ్రామస్తులు అడ్డుకోవటం జరిగిందని మురళి రెడ్డి పోలీసు కు ఫిర్యాదు చేశాడు. పదిమందికి ఉపయోగపడే బస్సు షెల్టర్ ను మరియు మర్రి చెట్టును తొలగించిన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు పై చర్యలు తీసుకోవాలని ఆయన ఆ ఫిర్యాదులో కోరారు.

## ఓపి స్లిప్ కావాలంటే.. ఓపిక ఉండాల్సిందే...!!-ఆధార్ లేనిదే అందని వైద్యం...

### -వైద్యం అందాలంటే సెల్ ఫోన్ ఉండాల్సిందే.
### -ప్రభుత్వం మార్గదర్శకాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు






ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వ ఆసుపత్రికి వెళుతున్నారా..... అయితే ఓపి స్లిప్పు మీకు కావాలంటే ఓపికతో పాటు ఆధార్ కార్డు ఉండాల్సిందే. ఒకవేళ ఆధార్ కార్డు మర్చిపోయారా అయితే తప్పకుండా సెల్ ఫోన్ ఉండాల్సిందే... ఇవేవీ లేకుంటే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందడం కష్టమే. ప్రభుత్వం నూతన మార్గదర్శకాలతో వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వెళుతున్న నిరు పేదలకు ఇబ్బందుల తప్పడం లేదు.కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలతో ఆయుష్మాన్ భారత్ నిబంధనల మేరకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందడానికి ఆధార్ కార్డు సమర్పించాలి. ఒకవేళ ఆధార్ కార్డు లేకపోతే ఆధార్ కార్డు నెంబరు అయినా నమోదు చేయాలి, ఇవి రెండూ లేకపోతే తప్పనిసరిగా సెల్ ఫోన్ ఉండాలి. వీటన్నింటిని తీసుకొని ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే ఓపి చీటీ కోసం ఓపికతో క్యూలో నిలబడాల్సి వస్తుంది. ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా పట్టణ ఆరోగ్య ఉప కేంద్రాలు, గ్రామీణ ఆరోగ్య ఉప కేంద్రాలలో రోగుల సంఖ్య తక్కువ ఉంటుంది. అలాంటి చోట ఈ నిబంధనలను తీసుకువచ్చినప్పటికీ ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాలేదు. అయితే హిందూపురం, అనంతపురం, కదిరి, గుంతకల్లు, తాడిపత్రి తదితర పట్టణాల్లో ఉన్న జిల్లా ఆసుపత్రి ఏరియా ఆసుపత్రులకు రోగుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి ప్రాంతాల్లో ఆసుపత్రిలో సిబ్బంది తక్కువగా ఉండడం, ఉన్న సిబ్బందికి కంప్యూటర్ పై అవగాహన పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఓపి స్లిప్పులు అందించడానికి చాలా ఆలస్యం అవుతోంది. హిందూపు రం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు 800 నుంచి 1300 మంది వరకు పట్టణంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి రోగులు వస్తుంటారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు కాలం కావడంతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. వచ్చిన రోగులకు ఓపి స్లిప్పులను అందించడానికి నాలుగు ప్రాంతాలలో వైద్య ఆరోగ్య సిబ్బంది ద్వారా ఓపి స్లిప్పులను అందిస్తున్నారు. అయితే ఇక్కడే సమస్య తలెత్తుతోంది. ఆసుపత్రి పాత భవనంలో మహిళలకు, పురుషులకు వేరువేరుగా రెండు చోట్ల కౌంటర్లను ఏర్పాటు చేసి ఓపి స్లిప్ అందిస్తున్నారు. అదేవిధంగా మాతా శిశు ఆసుపత్రి ఆవరణంలో చిన్నారులకు, గర్భవతుల కోసం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి ఓపి స్లిప్ ఇస్తున్నారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనలను పాటిస్తూ ఓపి చీటీ ఇవ్వడానికి కనీసం ఒక రోగికి రెండు నిమిషాల సమయం పడుతోంది. ఇలా రోగులు గంటల తరబడి వరుస క్రమంలో నిల్చోవాల్సి వస్తోంది. తీరా ఓపి స్లిప్ తీసుకుని వైద్యుల వద్దకు వెళితే, వైద్య పరీక్షలను, రక్త పరీక్షలు, ఇతర పరీక్షల కోసం వైద్యులు రాసి ఇస్తే వాటిని పరీక్షలు చేసుకుని మరల వైద్యుల వద్దకు వెళితే అప్పటికే సాయంత్రం అవుతోంది. వచ్చిన రోగులకు కాలం మొత్తం ఓపి రాయించుకోవడానికి, వైద్య పరీక్షలు చేసుకోవడానికే సరిపోతుంది. వైద్యం అందే సమయం ఉండదు. దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని, అసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

**నిరూపయోగంగా నిర్మాణం**

జిల్లా అసుపత్రి చైర్మన్, జిల్లా కలెక్టర్ చేతన్ అసుపత్రి పరిశీలనకు వచ్చిన సమయంలో ఓవి చీటిలను ఇవ్వాదానికి ప్రత్యేక విభాగాలను నిర్మాణం చేయాలని స్థల పరిశీలన చేసి ఆదేశాలను జారీ చేశారు. ఆదేశాల మేరకు నూతన విభాగాన్ని నిర్మాణం చేశారు. అయితే వినియోగంలోకి తీసుకు రాలేదు. నిర్మాణం చేసిన ప్రత్యేక విభాగంలో ఓపి చీటిలను ఇచ్చే ప్రక్రియను ప్రారంభించి, అసుపత్రి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మరో ఇద్దరిని డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించుకుని ఓపి స్లిప్ లను అందిస్తే వేగవంతంగా ఇవ్వడానికి సాధ్యం అవుతుంది. దీంతో రోగులకు నీరసించడానికి ముందే ఓపి స్లిప్ అందే అవకాశం ఉంది.

## హామీలను నెరవేర్చడం కూటమి ప్రభుత్వానికే సాధ్యం -హజ్ యాత్రికులకు రూ.లక్ష సబ్సిడీ ఖాతాలో జమ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



గత సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ హజ్ కి వెళ్ళే యాత్రికులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు సబ్సిడీని వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, హజ్ కమిటీ సభ్యులు డైమండ్ బాబా, ముస్లిం మైనార్టీ నాయకులు అజ్మతుల్లా, ఇందాద్ పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీలకు హజ్ యాత్రకు సంబంధించి సబ్సిడీ నిధులను జమ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి, అభివృద్ధికి పాటుపడేది ఉమ్మడి కూటమి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణలకు కృతజ్ఞతలు తెలియజేశారు. థాంక్యూ సీఎం, ఉమ్మడి కూటమి ప్రభుత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ముస్లిం మైనార్టీలను గత వైసిపి ప్రభుత్వం ఓటు బ్యాంకు గానే పరిగణించి వారి ఓట్లను కొల్లగట్టుకుని వారికి ఎటువంటి పథకాలు అందజేయలేదన్నారు. చంద్రబాబు నేతృత్వంలో రంజాన్ తోఫా, దుల్హన్ పథకాలను మైనార్టీ కార్పొరేషన్ ద్వారా వచ్చే సబ్సిడీ రుణాలు కూడా వారికి దూరం చేసిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే లక్ష రూపాయలు హజ్ యాత్రకు వారి ఖాతాలో జమ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఆ దిశగా చర్యలు తీసుకుని హామీ నెరవేర్చడం జరిగిందన్నారు. అయితే హజ్ కు వెళ్లే యాత్రికులు ఆంధ్రప్రదేశ్ సంబంధించిన విమానాశ్రయం నుంచి వెళ్లే విధంగా దరఖాస్తులు చేసుకోవాలని, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు రాష్ట్రాల్లో నుండి హజ్ యాత్ర ప్రారంభిస్తే ఈ సబ్సిడీ వర్తించదని తెలిపారు. హజ్ యాత్రికులు ఈ విషయాన్ని గమనించి విజయవాడ నుంచి వెళ్లే విధంగా దరఖాస్తులు చేసుకోవాలని తెలియజేశారు. అలాగే మైనార్టీలకు ఇమామ్, మోదీన్లకు రూ.10,000 వేతనాలు అందించడం జరిగిందన్నారు. త్వరలోనే దుల్హన్ పథకం కూడా ప్రారంభం కాబోతుందని తెలిపారు. శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ నేతృత్వంలో జామియా మసీదు కోసం రూ.2.50 కోట్ల పనులు జరుగుతున్నాయని, మైనార్టీ సోదరుల కుటుంబాలు వెలుగు నింపాలని 260 మందికి మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలను మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## టిటిడిపై మాట్లాడే నైతిక అర్హత కరుణాకర్ రెడ్డికి లేదు: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు..

!ప్రజాభూమి,చంద్రగిరి:(తిరుపతి)



టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడుపై అసత్య ఆరోపణలు చేసిన మాజీ ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి ఆత్మవిమర్శ చేసుకోవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలతో బిఆర్ నాయుడు, టిటిడి ఉన్నతాధికారులు తిరుమల పవిత్రతను పునరిద్ధించారని ఆయన చెప్పారు. గురువారం సాయంత్రం తన నివాసంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తిరుమల పవిత్రత మంటకలిసిందని విమర్శించారు. టిటిడి ఛైర్మన్ గా కరుణాకర్ రెడ్డి ఉన్న కాలంలో కల్తీ నెయ్యి కుంభకోణం చోటు చేసుకుందని ఆయన ఆరోపించారు. కల్తీ నెయ్యి కేసు విచారణ కొనసాగుతోందని ఈ కేసులో కరుణాకర్ రెడ్డి జైలుకు వెళ్ళడం ఖాయమన్నారు. సామాన్య భక్తులకు శ్రీవారి దర్శన భాగ్యం మరింతగా కల్పించేందుకు ఏఐ టెక్నాలజీ వినియోగం, మూడో క్యూ కాంప్లెక్స్ ప్రతిపాదనలను టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు చేస్తే దానికే ఉలిక్కిపడి కరుణాకర్ రెడ్డి అసత్య ఆరణోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. కేంద్ర సర్వీసుల నుంచి తన బినామి ధర్మారెడ్డిని మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి నియమించి శ్రీవారి టికెట్స్ అమ్ముకోవడం నుంచి కల్తీ నెయ్యి వరకు కమీషన్లు పంచుకున్నది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. పదిహేను నెలల కాలంలో తిరుమల, తిరుపతి ప్రశాంతతను పునరుద్ధరించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకే దక్కిందన్నారు. లడ్డూ ప్రసాదాలు తినేపరిస్థితి గత ప్రభుత్వ హయాంలో లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుమల నుంచి ప్రక్షాళన మొదలు పెట్టి నాణ్యమైన లడ్డూ, అన్నప్రసాదాలు భక్తులకు అందిస్తున్నారని ఆయన చెప్పారు. దేవుడంటే నల్లరాయి అన్న కరుణాకర్ రెడ్డి ముమ్మాటికి నాస్తికుడేనని ఆయన పునరుద్ఘాటించారు. మీడియాను అడ్డం పెట్టుకుని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడుపైనా, ప్రభుత్వంపైనా నిందలు మోపడం ఆపాలని కరుణాకర్ రెడ్డికి ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజా రెడ్డి పాల్గొన్నారు.

## చేనేత రంగాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తా: ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

### భారత సంస్కృతి ప్రతీకగా చేనేత రంగం.కలెక్టర్ చేతన్

ప్రజాభూమి, ధర్మవరం ప్రతినిధి



చేనేత రంగాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని,చేనేత సోదరులకు సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని, వారసత్వ రంగమైన చేనేతను అభివృద్ధి చేయడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యము అని ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు కదిరి గేటు వద్ద గల నేతన్న విగ్రహాపు వద్ద నేతన్న విగ్రహానికి 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల సందర్భంగా పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మంత్రితోపాటు ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి కూడా నేతన్న విగ్రహానికి పూలమాల వేశారు. తదుపరి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ చేతన్ కూడా నేతన్న విగ్రహానికి పూలు వేశారు. అనంతరం సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, చేనేత కేవలం జీవనోపాధి మాత్రమే కాకుండా మన సంస్కృతికి మన ప్రత్యేకతకు నిదర్శనం అని తెలిపారు.నేటి ఎన్డీఏ ప్రభుత్వం నేతన నేస్తం పథకం కింద అర్హులైన అర్హులకు 25 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు అందిస్తోందని తెలిపారు.పెన్షన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు,అన్నా క్యాంటీన్ లాంటి పథకాలకు ప్రజలు నేరుగా లాభం చేకూర్చుతున్నాయని వారు వివరించారు. అంతేకాకుండా 200 యూనిట్లు విద్యుత్తును కూడా ఉచితంగా అందిస్తోందని తెలిపారు.అలాగే జీఎస్టీ భారము నుంచి చేనేతలను విముక్తి చేయాలని నిర్ణయించి ఐదు శాతం జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు.త్వరలో మార్కెట్ యార్డులో పది ఎకరాల స్థలాన్ని గుర్తించి మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం పరిటాల శ్రీరామ్, చిలక మధుసూదన్ రెడ్డిలు మాట్లాడుతూ,ప్రతి చేనేత కార్మికునికి నేతన్న నేస్తం పథకం 25 వేల రూపాయలు సహాయమును ప్రభుత్వం త్వరలో అందిస్తోందని తెలిపారు.ఉచిత విద్యుత్తు కూడా ఒక వరంలాగా మారిందని తెలిపారు.ప్రస్తుతం 10,000 మందిని చేనేత కార్మికులను అర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు. చేనేత కార్మికుల సమస్యలను వినేందుకు ఎన్డీఏ ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. చేనేత పరిశ్రమలు నమ్ముకున్న చేనేత కార్మికుల్ని తప్పకుండా ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకుంటుందని వారు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ అడిషనల్ డైరెక్టర్ మురళీకృష్ణ, జాయింట్ డైరెక్టర్ కన్నబాబు,ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్,బీసీ సంక్షేమ రాష్ట్ర అధ్యక్షురాలు సంకారపు జయశ్రీ, ఎన్డీఏ కూటమి నాయకులు పరిచే సుధాకర్, కాటమయ్య,జింక చంద్రశేఖర్,జింక రామాంజనేయులు, సందా రాఘవ,సా కే ఓబులేసు, పోతుకుంట రాజు, పలువురు చేనేత ప్రముఖులు,అధిక సంఖ్యలో చేనేత కార్మికులు ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI NO:APTEL/25/A1219 Phone No. Cell : 9502116677